విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 సంచిక :85 ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ శనివారం 15 ఆగస్టు 2026 పేజీలు : 08 వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool



## వికసిత్ భారత్ కోసం దేశప్రజలంతా పనిచేయాలి

- సిందూర్ బలమైన సందేశం పంపింది
- సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో రైతులకు మేలు
- జ్యోతిబా పూలే, సావిత్రిబాయి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేశారన్న రాష్ట్రపతి
- మహిళా సాధికారత కోసం పాటుపడ్డారని ద్రౌపదీ ముర్ము



## రాష్ట్రపతి ప్రసంగం దేశ బలానికి నిదర్శనం

- స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంపై రాష్ట్రపతికి ప్రధాని మోదీ ప్రశంసలు
- రాష్ట్రపతి ప్రసంగం దేశ సుస్థిరతను ప్రతిబింబిస్తోందన్న ప్రధాని
- గత పదేళ్లలో సాధించిన అభివృద్ధిని ప్రస్తావించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మహిళలు, యువత, పేదల సంక్షేమ పథకాలపై ప్రత్యేక ప్రస్తావన
- 2047 నాటికి వికసిత భారత్ సాధనకు సమిష్టి కృషికి పిలుపు






## భారత్ సహనాన్ని బలహీనత అనుకోవద్దు

- డిస్కవరీ డాక్యుసిరీస్ 'డీక్లాసిఫైడ్
- ఆపరేషన్ సింధూర్'లో మాట్లాడిన ఎన్ఎస్ఏ
- ఆపరేషన్‌లో శత్రు శిబిరాలు, ఉగ్ర పుట్టలు ధ్వంసం చేసినట్లు ధోబాల్ వెల్లడి
- పహల్గాం దాడిపై తొలిసారి మాట్లాడిన అజిత్ డోభాల్
- దాడి వెనుక సూత్రధారి ఎవరని ప్రధాని మోదీ అడిగారని వెల్లడి
- ఆపరేషన్ సిందూర్ పేరిట 9 ఉగ్రశిబిరాలపై భారత్ దాడి
- నిందితులను వేగంగా గుర్తించిన నిఘా వర్గాలపై ప్రశంసలు

# తాగునీటి కొరత రానీయొద్దు

- నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి
- అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం
- జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు



అమరావతి

రాష్ట్రంలో వాటర్ మూవెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వల్ని, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జల వనరుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాధాన్యతా క్రమంలో చేపట్టనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల, తాగు నీటి సరఫరా నిర్వహణ ప్రణాళిక, జలధార-- జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు జల వనరుల శాఖ సీఎంకు తెలియచేసింది. ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు శరవేగంగా చేపట్టామని వివరించారు. ఇటీవల వివరాలు 2లో..

## కొలంబియాకు అండగా భారత్

- బంగ్లాదేశ్ డీజిల్ అభ్యర్థన, సింధూ జలాల ఒప్పందంపైనా కీలక ప్రకటన
- భూకంప బాధిత కొలంబియాకు 20 మెట్రిక్ టన్నుల వైద్య, సహాయక సామగ్రి పంపిన భారత్
- బంగ్లాదేశ్ డీజిల్ అభ్యర్థనపైనా స్పందించిన భారత విదేశాంగ శాఖ
- బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో పలు దేశాలకు ఆహ్వానాలు




## 17న భోగాపురం నుంచి రాకపోకలు ప్రారంభం

- తొలిరోజు 31 విమాన సర్వీసులు
- ఈ నెల 16 అర్ధరాత్రి నుంచి విశాఖ ఎయిర్‌పోర్ట్ సేవలు రద్దు
- అక్కడి నుంచి సేవలందించే విమానాలన్నీ భోగాపురం నుంచే
- తొలుత తమ సర్వీసులు ప్రారంభించనున్న ఇండిగో సంస్థ



## త్వరలోనే కరవు ప్రాంత ప్రజల కల సాకారం



- చివరిదశకు వెలిగొండ పనులు: మంత్రి నిమ్మల
- అర్ధరాత్రి వెలిగొండ టన్నెల్స్‌లోకి మంత్రి నిమ్మల
- టీబీఎం మెషిన్ వెలికితీత పనుల పరిశీలన
- లైనింగ్ పనులను అధికారులు, ఏజెన్సీ ప్రతినిధుల నుంచి తెలుసుకున్న నిమ్మల

అమరావతి

దశాబ్దాలుగా సాగు, తాగు నీటి కోసం అల్లాడిన ఉమ్మడి ప్రకాశం జిల్లా కరవు ప్రాంత ప్రజల కల త్వరలోనే సాకారం కానుంది. ఆ ప్రాంతానికి సాగు, తాగు నీరిచ్చేందుకు చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం చివరి దశకు చేరింది. ఈ నెల చివరి వారంలో ట్రయల్ రన్ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అప్పటిలోగా మొదటి దశ పూర్తి చేసి నీళ్లు విడుదల చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పనులను ఆయన పరిశీలించారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న వెలిగొండ ప్రాజెక్టు జంట సొరంగాల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ఈ నెలలోనే నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలను విడుదల చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల వివరాలు 2లో..



## 'రెడ్ లైన్' దాటితే వరల్డ్ మ్యాప్‌లోనే ఉండరు

- పాకిస్థాన్‌కు భారత నేతల తీవ్ర హెచ్చరిక
- సింధు జలాల ఒప్పందంపై హెచ్చరించిన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్
- ఇది తమ దేశానికి 'రెడ్ లైన్' అని వ్యాఖ్య
- తీవ్రంగా స్పందించిన భారత రాజకీయ పక్షాలు
- దుస్సాహసాలకు పాల్పడితే భూమండలంపైనే లేకుండా పోతారని ఘాటు హెచ్చరిక
- ఉగ్రవాదం ఆపేవరకు ఒప్పందం పునరుద్ధరణ అసాధ్యమని భారత్ స్పష్టం

# పరిధి దాటొద్దు

- మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి'
- జనసైనికులకు పవన్ సూచన
- టీవీలు, సోషల్ మీడియాలో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని సూచన
- వ్యక్తిగత దూషణలకు, బూతులకు వెళ్లొద్దని నేతలు, జనసైనికులకు ఆదేశం
- రియాజ్ వ్యవహారం నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం సీరియస్



అమరావతి

ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియా వేదికలపై మాట్లాడేటప్పుడు జనసేన నాయకులు, కార్యకర్తలు తమ భాష విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఎవరైనా సరే భాష, భావ వ్యక్తీకరణ విషయంలో తమ పరిధి దాటవద్దని ఆయన ఆదేశాలు జారీ చేశారు. పార్టీ శ్రేణులు పాటించాల్సిన మార్గదర్శకాలపై జనసేన కేంద్ర కార్యాలయం ఒక కీలక ప్రకటన విడుదల చేసింది. జనసేనకు మద్దతుగా ఉండే ఒక ప్రవాసాంధ్రుడు ఇటీవల కొన్ని వ్యాఖ్యలు చేశారు. ప్రకాశం జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు రియాజ్‌పై ఆయన పలు ఆరోపణలు గుప్పించారు. దీనిపై రియాజ్ తీవ్ర స్థాయిలో స్పందించారు. ఆరోపణలు చేసిన వ్యక్తిని ఉద్దేశించి సోషల్ మీడియాలో బూతు పదజాలం వాడారు. రియాజ్ తీరుపై జనసైనికుల్లో ఆగ్రహం వ్యక్తమైంది. ఈ తరహా వివాదాలకు వెంటనే చెక్ పెట్టేందుకు పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం మాట్లాడటం ఏమాత్రం సరికాదని పవన్ కల్యాణ్ తేల్చి చెప్పారు. టీవీ చర్చలు, సోషల్ మీడియాలో మాట్లాడేటప్పుడు పార్టీ నిర్దేశించిన వివరాలు 2లో..

# రాష్ట్రంలో కొత్త జిల్లా పరిషత్‌లు

**విశాఖపట్టణం :** కొత్త జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలలో కొత్త జిల్లా పరిషత్‌లు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది. ప్రస్తుత జిల్లా పరిషత్‌ల పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కొత్త జిల్లా పరిషత్‌లు ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లా పరిషత్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ నెలాఖరు నాటికి ప్రస్తుత జిల్లాపరిషత్ సభ్యుల పదవీకాలం పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో పదవీకాలం పూర్తి అయిన తర్వాత కొత్త జిల్లాపరిషత్‌లు ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. కొత్త జిల్లా పరిషత్‌ల ఏర్పాటుపై రాష్టంలోని అన్ని జిల్లా పరిషత్ సీఈవోలతో ప్రభుత్వం సమావేశం కానుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే, రాబోయే నెలల్లో కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కొత్త జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. వైసీపీ ప్రభుత్వం జిల్లా పరిషత్ ఎన్నికల తర్వాత, 2022 ఏప్రిల్‌లో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. అయితే, పరిపాలనాపరమైన ఇబ్బందులను నివారించడానికి, అప్పటికే ఎన్నికైన జిల్లా పరిషత్ మండళ్లు.. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన తమ కార్యకలాపాలను కొనసాగించాయి. కొత్తగా ఏర్పడిన జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు ఇప్పటికీ ఉమ్మడి జిల్లా పరిషత్ సమావేశాలకు హాజరవుతున్నారు.మరోవైపు కొత్త జిల్లాల కోసం ప్రత్యేక జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసి, వాటికి ప్రత్యేక కార్యాలయ భవనాలను సమకూర్చాలని ప్రస్తుత ప్రభుత్వం ఆలోచిస్తోంది. విశాఖపట్నం జిల్లా పరిషత్ మూడు జిల్లా పరిషత్‌లుగా.. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజుగా విభజించనున్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కొత్త జిల్లా పరిషత్ కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. విశాఖపట్నం జిల్లా పరిషత్ కార్యాలయం మాత్రం ప్రస్తుతం ఉన్న భవనం నుంచే తన కార్యకలాపాలను కొనసాగిస్తుంది.విశాఖపట్నం జిల్లా పరిషత్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం ఉన్న ఉద్యోగులలో సుమారు 60 శాతం మందిని 24 మండలాలు కలిగిన అనకాపల్లి జిల్లాకు, 30 శాతం మందిని 11 మండలాలు కలిగిన అల్లూరి సీతారామరాజు జిల్లాకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. మిగిలిన 10 శాతం మందిని కేవలం నాలుగు మండలాలు మాత్రమే ఉన్న విశాఖపట్నం జిల్లాకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి.




మరోవైపు అనకాపల్లి , అల్లూరి సీతారామరాజు జిల్లాల యంత్రాంగాలు ఇప్పటికే కొత్త జిల్లా పరిషత్ కార్యాలయాల కోసం తగిన భవనాలను, స్థలాలను గుర్తించాయి.

**లోకల్ బాడీ ఎన్నికల తర్వాత కేబినెట్**

మంత్రులు మౌనంగా ఉంటే సహించేది లేదని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. ముఖ్యంగా టీడీపీ మంత్రులకు ఆయన ఈ విషయంలో ఇప్పటికే చాలా సార్లు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ చాలా మంది మంత్రులు మౌనంగా ఉండడం.. కనీసం పన్నెత్తు విమర్శ కూడా చేయకపోవడంతో సీఎం మరోసారి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయమే టెలీ కాన్ఫరెన్సు నిర్వహించిన సీఎం చంద్రబాబు.. మంత్రులకు వారి బాధ్యతలను గుర్తు చేసినట్టు తెలిసింది.ఫైళ్ల క్లియరెన్సు, శాఖలపై పట్టు విషయంలో రెండున్నరేళ్లు అవుతున్నా.. ఇప్పటికీ ఐదుగురు టీడీపీ మంత్రులు పట్టు పెంచుకోలేక పోయారని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఇక, ప్రత్యర్థులు చేస్తున్న దాడిని ఎదుర్కొనడంలో దాదాపు సగం మంది మౌనంగానే ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇంకా.. ప్రతి విషయాన్నీ తాను చెప్పాలంటే కుదరదని.. ఇక నుంచి అయినా.. మిషన్ మోడ్‌తో పనిచేయాలని సూచించారు. ప్రత్యర్థులు రెచ్చిపోతున్నా.. మంత్రులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు.ఇక, స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంత్రులకు బాధ్యతలు ఎక్కువగా ఉంటాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఒక్క చోట కూడా.. కూటమి పార్టీలు ఓటమి చవి చూడకూడదని స్పష్టం చేశారు. ఎవరూ అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. అదే సమయంలో మీడియా ముందుకు రావడం.. ప్రజలకు మంచిని వివరించడం చేయాలని చెప్పారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా.. దాని తాలూకు ఫలితం ఓట్ల రూపంలో మారకపోతే.. ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు.తానే స్వయంగా మంత్రుల పనితీరును పరిశీలించనున్నట్టు సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జిల్లాల ఇంచార్జ్ మంత్రులు.. అసలు జిల్లాల్లో పర్యటించడం లేదని తనకు నివేదికలు అందాయన్నారు. ముఖ్యంగా అంతర్గత పోరును తగ్గించాలని చెబుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇది సరికాదన్న ఆయన 'పనితీరు మెరుగు పరుచుకోని వారు.. ఆలోచన చేసుకోవాలి" అని పరోక్షంగా హెచ్చరించారు. వచ్చే స్థానిక ఎన్నికల తర్వాత.. ఫలితాన్ని బట్టి మార్పులు ఉండే అవకాశం ఉందని ఆయన పరోక్షంగా మంత్రి వర్గ ప్రక్షాళనపై సంకేతాలు ఇచ్చేశారు.

# ఏపీలో వడివడిగా మెట్రో అడుగులు

**విజయవాడ :** దేశంలోని చాలా నగరాలల్లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చాయి. మెట్రో సేవలు కలిగిన రాష్ట్రాల జాబితాలోకి త్వరలో ఏపీ కూడా చేరబోతోంది. ఇతర రాష్ట్రాల్లో కేవలం ఒక ఒకటి, అరా నగరాల్లోనే మెట్రో సేవలు కొనసాగుతుంటే.. ఏపీలో ఏకంగా రెండు నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు ఏపీలోని విజయవాడ, విశాఖపట్నంలలో మెట్రో రైలు ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ లకు కేంద్రం ఆమోద ముద్ర పడే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించిన ఆర్థిక మదింపును కేంద్రం ప్రారంభించింది. అంటే? ఈ ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టేనని చెప్పవచ్చు. తెలుగు నేల విభజన తర్వాత విభజిత ఏపీలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన టీడీపీ? 2015లోనే విజయవాడతో పాటుగా విశాఖలో మెట్రో సేవల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఈ ప్రతిపాదనలపై నాడు ఓ మోస్తరు అడుగులు పడినా? 2019లో టీడీపీ ఓడిపోవడం, వైసీపీ అధికారంలోకి రావడంతో ఆ ప్రాజెక్టులు కాస్తా అటకెక్కేశాయి. అయితే 2024 ఎన్నికల్లో జనసేన, బీజేపీలతో కలిసిన టీడీపీ? తిరిగి అధికారం చేజిక్కించుకుంది. అంతేకాకుండా అటు కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు, ఇటు ఏపీలో టీడీపీ నేతృత్వంలోని కూటమి సర్కారు కొలువు దీరడంతో? సీఎం నారా చంద్రబాబునాయుడు మరోమారు మెట్రో ప్రాజుక్టుల బూజు దులిపారు.విజయవాడ, విశాఖల మెట్రో రైలు ప్రాజెక్టులకు సంబంధించి డీపీఆర్ లను రూపొందించిన కూటమి సర్కారు.. వాటిని కేంద్రం పరిశీలనకు పంపింది. ఈ ప్రతిపాదనలపై దృష్టి సారించిన కేంద్రం? ఇటీవలే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక మదింపును ప్రారంభించింది. ఈ ప్రక్రియ పూర్తి కాగానే? ఈ రెండు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోద ముద్ర పడనుంది. ఆ వెంటనే విజయవాడ, విశాఖల్లో మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ కూడా ప్రారంభం కానుంది. వెరసి అతి త్వరలోనే ఈ రెండు నగరాల్లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి రానున్నాయన్న మాట. రెండు నగరాల్లో మొత్తంగా 84.63 కిలో మీటర్ల మేర మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వస్తాయి.ఇక విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు విషయానికి



వస్తే..పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం, పెనమలూరు దారా తొలి దశ మెట్రో రైలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు బందరు రోడ్డు, ఏలూ రోడ్డు, గన్నవరం, పెనమలూరుల్లో భూసేకరణకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. నగరంలో 38.40 కిలో మీటర్ల మేర ఏర్పాటు కానున్న మెట్రో ప్రాజెక్టుకు రూ.10,118 కోట్ల నిధులు అవసరం కానున్నాయి. బస్టాండ్ నుంచి గన్నవరం, పెనమలూరుల వరకు రెండు మార్గాల్లో మెట్రో ఏర్పాటు కానుంది. విశాఖ మెట్రో విషయానికి వస్తే? నగరంలో మూడు మార్గాల్లో 46.22 కిలో మీటర్ల మేర మెట్రో రైలు ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. డబుల్ డెక్కర్ మోడ్ లో ఈ వ్యవస్థ ఏర్పాటు కానుంది. మూడు మార్గాల్లో కలిపి 43 మెట్రో స్టేషన్లు ఉంటాయి. ఇందుకోసం రూ.11,498 కోట్ల నిధులు అవసరం కానున్నట్లుగా డీపీఆర్ లో పేర్కొన్నారు. ఇక ఈ మెట్రో స్టీల్ ప్లాంట్, గాజువాక, ఎన్ఏడీ, తాటిచెట్లపాలెం, గురుద్వారా, మద్దిలపాలెం, హనుమంతువాకల్లో ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు ఏర్పాటు కానుండగా? కొమ్మాది వరకూ మెట్రో ఏర్పాటు కానుంది. రెండు ప్రాజెక్టులకు కలిపి మొత్తంగా రూ.21,616 కోట్ల మేర నిధులు అవసరం కానున్నాయి. ఈ నిధుల్లో రాష్ట్రం వాటా 20 శాతం కాగా?కేంద్రం కూడా తన వంతుగా మరో 20 శాతం నిధులను అందించనుంది. ఇక మిగిలిన 60 శాతం నిధులను ఆయా ఆర్థిక సంస్థల నుంచి రుణం రూపేణా సేకరించే దిశగా డీపీఆర్ రెడీ అయ్యింది. ఏపీలో కొనసాగుతున్న పారిశ్రామిక ప్రగతి, అమరావతి అభివృద్ధిలను పరిశీలిస్తున్న పలు ప్రైవేట్ అంతర్జాతీయ సంస్థలు మెట్రో ప్రాజెక్టులో నిధులు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నాయి. వెరసి త్వరలోనే ఏపీలో రెండు ప్రాజెక్టులు ఒకేసారి పట్టాలెక్కనున్నాయని చెప్పవచ్చు.

## కూటమి సర్కార్‌కు 'కౌన్సిల్' గండం..!

**విజయవాడ :** తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వైసీపీ శాసనసభాపక్ష సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో రాబోయే ఏపీ శాసనసభ, మండలి వర్షాకాల సమావేశాలపై పార్టీ శ్రేణులకు జగన్ దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలో ఏపీ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ అభ్యర్థిగా గుంటూరు జిల్లాకు చెందిన పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావును వైఎస్ జగన్ అధికారికంగా ఎంపిక చేశారు.అయితే, గత సమావేశాల మాదిరిగానే తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వనందుకు నిరసనగా ఈసారి కూడా అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని వైసీపీ ఎమ్మెల్యేలు నిర్ణయించుకున్నారు. కానీ, తమకు పూర్తి మెజారిటీ ఉన్న శాసనమండలి (కౌన్సిల్) సమావేశాలకు మాత్రం వైసీపీ ఎమ్మెల్సీలు అందరూ విధిగా హాజరుకావాలని పార్టీ అధిష్టానం స్పష్టం చేసింది. అసెంబ్లీకి దూరంగా ఉన్నప్పటికీ, శాసనమండలి వేదికగా అధికార చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు వైసీపీ పక్కా వ్యూహాలు రచిస్తోంది.పోయినసారి తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ వ్యవహారంపై పెద్ద ఎత్తున రచ్చ చేసిన వైసీపీ, ఈసారి నిరుద్యోగుల సమస్యలను ప్రధాన అస్త్రంగా మార్చుకోనుంది. ముఖ్యంగా రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియలో జరిగినట్లు చెప్తున్న అవకతవకలు, మరియు అభ్యర్థుల ఆందోళనలను మండలిలో బలంగా వినిపించాలని వైసీపీ భావిస్తోంది. మెగా డీఎస్సీ అభ్యర్థులకు జరిగిన అన్యాయంపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీయడం ద్వారా నిరుద్యోగుల పక్షాన నిలబడాలని వైఎస్ జగన్ తన ఎమ్మెల్సీలకు సూచించారు. ఆగస్టు 17 నుంచి ఏపీ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాజకీయ వాతావరణం అప్పుడే వేడెక్కింది. కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో సులభంగా బిల్లులను ఆమోదింపజేసుకున్నప్పటికీ, శాసనమండలిలో మాత్రం వైసీపీకి మెజారిటీ ఉండటంతో ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులను అడ్డుకునే అవకాశం ఉంది. ఒకవైపు గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలపై సిట్ తుది నివేదికతో కూటమి సర్కార్ వైఎస్సార్సీపీని కట్టడి చేయాలని చూస్తుండగా, మరోవైపు కల్తీ లడ్డు, డీఎస్సీ వ్యవహారాలను అడ్డం పెట్టుకుని శాసనమండలి వేదికగా ప్రభుత్వాన్ని ముప్పతిప్పలు పెట్టేందుకు వైసీపీ సిద్ధమవుతోంది. దీంతో ఈ వర్షాకాల సమావేశాలలో మండలి వేదికగా ఇరుపక్షాల మధ్య తీవ్ర స్థాయిలోనే రాజకీయం నడవనుందని స్పష్టమవుతోంది.

## విఘ్నేశ్వరుని ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులను సత్కరించిన బీజేపీ నేతలు





అయినవిల్లి శ్రీ సిద్ధి వినాయక స్వామి ఆలయ నూతన ట్రస్ట్ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు యనమదల వెంకటరమణ, ఏఎంసీ డైరెక్టర్ కుడుపూడి సత్యవేణి చంద్రశేఖర్ పాల్గొని నూతన ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ విళ్ళ సూర్యనారాయణ (సూరయ్య కాపు)ను ఘనంగా సత్కరించారు. అలాగే బీజేపీ తరఫున ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా ఎన్నికైన అల్లవరపు సంతోషి రవిశర్మ, జనసేన పార్టీ తరఫున సభ్యురాలిగా ఎన్నికైన కడలి జ్యోతి శ్రీనివాస్ (పెద్ద)లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అయినవిల్లి సిద్ధి వినాయక స్వామి ఆలయ అభివృద్ధికి నూతన ట్రస్ట్ బోర్డు సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ ప్రతిష్ఠను మరింత పెంచేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఛైర్మన్, సభ్యులకు వారు అభినందనలు తెలియజేశారు

## తాగునీటి కొరత రానీయొద్దు

-మొదటిపేజీ తరువాయి

14 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాలు గోదావరికి వచ్చినా ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగించినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రహదారులతో పాటు డ్యామ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల పనులు కూడా చేపట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు సమీపంలో గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్ ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి కల్లా విశాఖ వరకూ ఎడమ కాలువ బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈలోగా అనకాపల్లి వరకూ ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీటిని నింపాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పోలవరం కుడి ఎడమ కాలువల్లో 17,500 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా పనులు చేయాలని స్పష్టం చేశారు. రెండు కాలువలకూ మంచి పేర్లను సూచించాలని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సమీపంలోని ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవటంతో పాటు పర్యాటకం గానూ తీర్చిదిద్దాలన్నారు. పుష్కలంగా నీటి వనరులు ఉన్న రాష్టంగా గోదావరి నీటిని అటు ఉత్తరాంధ్రకు, ఇటు కష్ణా డెల్టా ప్రాంతానికి అవసరమైనంత మేర నీరు తీసుకునే ఆస్కారం ఉందన్నారు. విశాఖ నుంచి అమరావతి వరకూ అంతర్గత జల రవాణా మార్గాలతో అనుసంధానించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల శాఖ ఆధీనంలో ఉన్న భూముల్ని సద్వినియోగం చేసుకునే అవకాశాలను అధ్యయనం చేయాలని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయటంతో పాటు నిర్వాసితుల సమస్యల్ని కూడా మానవతా దక్పథంతో పరిష్కరించాలన్నారు. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోకా పూర్తి చేయాలన్నారు. దీనికోసం నెల వారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఆయకట్టుకు నీరిచ్చే అంశాన్ని కూడా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ, సీఈలు హాజరయ్యారు.

## పరిధి దాటొద్దు

-మొదటిపేజీ తరువాయి

మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలన్నారు. ఎవరూ కూడా ఇతరుల వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లొద్దని సూచించారు. వ్యక్తిగత దూషణలకు దిగొద్దని హెచ్చరించారు. పార్టీ సిద్ధాంతాలు, నిబంధనలకు అనుగుణంగానే నాయకులు స్పందించాలని స్పష్టం చేశారు. నాయకులు, జనసైనికులు అనవసర ఆవేశాలకు లోను కావద్దని పార్టీ సూచించింది. ఎలాంటి పరిస్థితుల్లోనూ అసభ్య పదజాలాన్ని వాడవద్దని ఆదేశించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ మహిళలను గౌరవిస్తూ మాట్లాడాలని పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

ఆ విషయాలు రచ్చ చేస్తే వేటే

పార్టీ అంతర్గత విషయాలను సోషల్ మీడియా వేదికగా రచ్చ చేయొద్దని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అలాగే జనసేన భావజాలాన్ని కించపరిచేలా వ్యవహరిస్తే పార్టీ ఏమాత్రం ఉపేక్షించదని, క్రమశిక్షణా చర్యలు ఉంటాయని చెప్పారు. జనసైనికులను కావాలని రెచ్చగొట్టే వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజకీయ ప్రత్యర్థులు పన్నే వలలో పడొద్దని కార్యకర్తలను అప్రమత్తం చేశారు.

కూటమి స్ఫూర్తి ముఖ్యం

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఎన్డీయే కూటమి ప్రభుత్వ స్ఫూర్తిని నిలబెట్టేలా ప్రతి ఒక్కరి మాట, తీరు ఉండాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మరోవైపు పార్టీ కోసం నిస్వార్థంగా కష్టించి పనిచేసే ప్రతి జనసైనికుడికి తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. జనసైనికులు, వీర మహిళల సంక్షేమం ఎప్పుడూ అధ్యక్షుల వారి దృష్టిలో ఉంటుందని జనసేన కేంద్ర కార్యాలయం ఆ ప్రకటనలో వివరించింది.

## 17న భోగాపురం నుంచి రాకపోకలు ప్రారంభం

భోగాపురంలోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలపై విమానయాన సంస్థలు ఒక్కొక్కటిగా తమ షెడ్యూళ్లను విడుదల చేస్తున్నాయి. ఈ నెల 16 అర్ధరాత్రి నుంచి విశాఖ ఎయిర్‌పోర్ట్ సేవలు రద్దు కానుండగా అక్కడి నుంచి సేవలందించే విమానాలన్నీ భోగాపురం నుంచి వెళ్లనున్నాయి. ఇండిగో సంస్థ తొలుత తమ సర్వీసులను ప్రారంభించనుంది. ఈ నెల 17న హైదరాబాద్, దిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, తిరుపతికి రానూపోనూ 31 సర్వీసులు నడపనున్నట్లు ప్రకటించింది.

**బయలుదేరే సర్వీసుల వివరాలిలా ఉన్నాయి**

భోగాపురం నుంచి హైదరాబాద్: ఈ నెల 17న ఉదయం 8.55, 10.40 గంటలకు, మధ్యాహ్నం ఒంటిగంటకు, సాయంత్రం 4.25 గంటలు, రాత్రి 7.20, 8.40, 9.20 గంటలకు బయలుదేరనున్నాయి.

భోగాపురం నుంచి దిల్లీ: ఉదయం 8.20 గంటలు, రాత్రి 10.45 గంటలకు

భోగాపురం నుంచి బెంగళూరు: మధ్యాహ్నం 2.55 గంటలు, రాత్రి 9.10 గంటలకు

భోగాపురం నుంచి చెన్నై: మధ్యాహ్నం 12.15 గంటలు, సాయంత్రం 6.35 గంటలకు

భోగాపురం నుంచి కోల్‌కతా: రాత్రి 7.50 గంటలకు

భోగాపురం నుంచి ముంబయి : మధ్యాహ్నం 3.05 గంటలకు

భోగాపురం నుంచి తిరుపతి: మధ్యాహ్నం 1.50 గంటలకు విమానాలు ప్రారంభమవుతాయని సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

**తిరుపతి – భోగాపురం ఎంపీ విమాన ప్రయాణం**

ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన రాకపోకలు ఈనెల 16వ తేదీ అర్ధరాత్రి ప్రారంభమవుతాయని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్పష్టం చేశారు. అదే రోజు తాను తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరుపతి నుంచి నుంచి భోగాపురం విమానంలో వస్తానని తెలిపారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకి

# చెప్పింది చేసి చూపించాను సవిత.

- కాలువపల్లిలో రోడ్డు నిర్మాణం పై మంత్రి సవిత.
- 2 ఏళ్లు కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు.
- అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి.
- కూటమి నాయకులకు, కార్యకర్తలను సూచన.
- జగన్ హయాంలో ఒక్క రోడ్డయినా వేశారా..?.
- పంచాయతీల వారీగైనా చర్చకు సిద్ధం,
- తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు.
- వైసీపీ నాయకులకు మంత్రి సవిత హెచ్చరిక.



**పరిగి, పెన్ సత్తా, ఆగస్ట్ 14:** రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం, అభివృద్ధి పై పంచాయతీ స్థాయిలో నైనా చర్చకు సిద్ధంగా ఉన్నాం మంత్రి సవిత.

కల్లుతాగిన కోతిలా కుప్పిగెంతులు వేస్తూ, అభివృద్ధి పై, సంక్షేమం పై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రోడ్డయినా వేశారా..? అని నిలదీశారు. ఆరోజు చెప్పాను...ఈ రోజు చేసి చూపించాను అంటూ పరిగి మండలం కాలువపల్లి గ్రామంలో రూ. 42 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం పై మాట నిలబెట్టుకున్నట్లు తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. పరిగి మండలంలో రూ.5.40 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలను మంత్రి సవిత శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభల్లో ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఫ్రీ బస్, ఉచిత ఇసుక, పెన్షన్లు పెంపు వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామం లోనూ బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లను, గురుకులాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. నూతన నిర్మాణాలు సైతం చేపట్టామన్నారు. త్వరలో నూతన పెన్షన్లు, ఇళ్ల స్థలాలు సైతం అందజేయనున్నట్లు తెలిపారు. తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు అని వైసీపీ నాయకులను హెచ్చరించారు.

అయిదేళ్ల పాలనలో కనీసం ఒక్క రోడ్డయినా నిర్మించారా..? అని మంత్రి సవిత ప్రశ్నించారు. దోచుకోవడం, దాచు కోవడమే లక్ష్యంగా వైసీపీ పాలకుల పాలన సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తున్నామన్నారు. వైసీపీ పాలన, రెండేళ్ల కూటమి పాలనలో పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి పైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం పై ప్రజల్లో చర్చ జరిగేలా కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబానికి రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని వివరించాలని మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

కాలువపల్లి వాసులకిచ్చిన మాటను నిలబెట్టుకున్నాను: ఎన్నికల ముందు కాలువపల్లి గ్రామస్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నానని, రోడ్డు నిర్మించిన తరవాతే గ్రామానికి వస్తానని చెప్పిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ ఆరోజు చెప్పాను...ఈరోజు చేసి చూపించాలను అంటూ కాలువపల్లి గ్రామంలో రూ.42 లక్షతో నిర్మించనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అన్ని గ్రామాల్లోనూ రహదారులు నిర్మిస్తున్నామన్నారు. పరిగి మండలంలో పర్యటన సందర్భంగా రూ.5.40 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలను మంత్రి చేశారు. శ్రీరంగరాజుపల్లి పంచాయితీ, పాపిరెడ్డిపల్లి గ్రామానికి రూ.కోటితో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రామంలో రూ.7 లక్షలతో నిర్మించిన ఎన్టీఆర్ సృజల స్రవంతి తాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీరంగరాజుపల్లి తాతయ్య దర్గా దగ్గర నుంచి చెర్లోపల్లి గ్రామం వరకు రూ. 4.11 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు మంత్రి సవిత భూమి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్.



- తిరంగా చేతబట్టి విద్యార్థులతో కలిసి నడిచిన మంత్రి సత్యకుమార్ యాదవ్.
- త్యాగాల స్ఫూర్తితో 2047 నాటికి భారత్‌ను ప్రపంచం లోనే శక్తివంత మైన దేశంగా నిలపాలి.
- మీ చేతుల్లోనే 2047 భారత భవిష్యత్తు.
- విద్యార్థులకు మంత్రి సత్యకుమార్ పిలుపు.
- అమరవీరుల త్యాగాలు వృథా కాకూడదు.
- ప్రపంచానికి నాయకత్వం వహించే భారత్ ను నిర్మిద్దాం సత్యకుమార్.

**ధర్మవరం, పెన్ సత్తా, ఆగస్టు 14:** భారతదేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతి ఇంటికీ, ప్రతి మనసుకీ తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలో శుక్రవారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ నుంచి గాంధీ సర్కిల్ వరకు నిర్వహించిన ఈ తిరంగా ర్యాలీలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖా మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, స్థానిక పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులతో కలిసి జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలు చేస్తూ నడిచారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ తిరంగా ర్యాలీని విజయవంతం చేసిన అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. తిరంగా కేవలం జెండా కాదు వందల ఏళ్ల పోరాటానికి ప్రతీక అన్నారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమం వెనుక ఉన్న స్ఫూర్తిని ప్రతి విద్యార్థి అర్థం చేసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. భారతదేశాన్ని అనేక శతాబ్దాల పాటు విదేశీ పాలకులు పాలించారని, మొఘలులు, డచ్, ఫ్రెంచ్, బ్రిటిష్ పాలనలతో పాటు వివిధ దశల్లో భారతదేశం విదేశీ ఆధిపత్యాన్ని ఎదుర్కొందని మంత్రి వివరించారు. దేశ సంపదను దోచుకోవడంతో పాటు భారతీయులను బానిసలుగా మార్చి, వారి హక్కులను హరించారని పేర్కొన్నారు. స్వేచ్ఛ కోసం కొన్ని వందల సంవత్సరాల పాటు అనేక తరాలు పోరాటం చేశాయని, వేలాది మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి బలిదానాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నామని మంత్రి యాదవ్ అన్నారు. అందువల్ల ప్రతి భారతీయుడు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులందరికీ పేరు పేరునా ఘన నివాళులు అర్పించాలని ఆయన పిలుపునిచ్చారు.

అమరవీరుల త్యాగాలు వృథా కాకూడదు....దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను కేవలం స్వాతంత్ర్య దినోత్సవం రోజున మాత్రమే గుర్తు చేసుకోవడం కాకుండా, వారి స్ఫూర్తిని జీవితంలో ఆచరించాలని మంత్రి అన్నారు. భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు, అష్ఫాఖుల్లా ఖాన్ వంటి ఎందరో మహనీయులు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించారని, వారి స్ఫూర్తి ప్రతి యువతలో ఉండాలని చెప్పారు. మనలోనే ఒక రాణి లక్ష్మీబాయి, రుద్రమదేవి, రాజగురు, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు, అష్ఫాఖుల్లా ఖాన్ వంటి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, యువత తమలోని ప్రతిభను గుర్తించి దేశం కోసం ఉపయోగించు కోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

స్వాతంత్ర్యం అంటే మనకు నచ్చిన విధంగా జీవించే హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా అన్నారు. స్వాతంత్ర్యం రాకముందు ప్రజలకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం, తమకు నచ్చిన విధంగా జీవించే స్వేచ్ఛ, తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకునే అవకాశం లేకపోయిందని మంత్రి అన్నారు. నేడు ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి పౌరుడికి తనకు నచ్చిన విద్యను అభ్యసించే, తనకు నచ్చిన వృత్తిని ఎంచుకునే, తన ప్రతిభను నిరూపించుకునే స్వేచ్ఛ ఉందన్నారు. ఈ స్వేచ్ఛ మనకు ఉచితంగా రాలేదు, ఎందరో అమరవీరుల రక్త త్యాగాల ఫలితంగా వచ్చింది అనే విషయాన్ని యువత ఎప్పటికీ మర్చిపోకూడదని మంత్రి సూచించారు.

ప్రపంచం గర్వించే స్థాయికి ఎదుగుతున్న భారత్...ఒకప్పుడు ప్రపంచంలో అత్యంత పేద దేశాల్లో ఒకటిగా భారత్ ను చిత్రీకరించిన పరిస్థితులు మారిపోయాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. నేడు భారతీయులు ప్రపంచం లోని అనేక దేశాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్నారని, కొత్త ఆవిష్కరణలు, సాంకేతికత, వ్యాపారం, అంతరిక్షం, డిజిటల్ రంగం తదితర అనేక రంగాల్లో భారతదేశం తన సత్తాను ప్రపంచానికి చాటుతోందని చెప్పారు. భారతీయులు అంటే అసమర్థులు కాదు, ప్రపంచాన్ని నడిపించే సత్తా ఉన్న ప్రతిభావంతు లైన యువత భారతదేశంలో ఉంది అని మంత్రి పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచానికి అందించిన మహోన్నత మైన సంస్కృతి, నాగరికత, జ్ఞానం, వారసత్వం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా భారతీయుల పట్ల గౌరవం పెరుగుతోందన్నారు. 2047 నాటికి ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించాలి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి 100 సంవత్సరాలు పూర్తవుతాయని, ఆ సమయానికి భారత్ ను ప్రపంచం లోనే అత్యంత శక్తివంత మైన దేశాల్లో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యత నేటి యువత పై ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. భారతదేశం ఇప్పటికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలక స్థానానికి ఎదిగిందని, రాబోయే సంవత్సరాల్లో మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక శక్తిగా, శక్తివంతమైన రక్షణ శక్తిగా, అత్యంత ప్రతిభావంతమైన యువశక్తి కలిగిన దేశంగా ఎదగాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. భారతదేశం తిరిగి ప్రపంచానికి మార్గదర్శకత్వం వహించే విశ్వగురు స్థాయికి చేరుకోవాలంటే నేటి యువతరం కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. నేటి విద్యార్థులే 2047 లో దేశాన్ని నడిపించే నాయకులని మంత్రి అన్నారు. నేడు మీ వయసు చిన్నదిగా కనిపించవచ్చు. కానీ 2047 లో భారతదేశం స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలు జరుపుకునే సమయానికి దేశ బాధ్యత మీ చేతుల్లో ఉంటుంది అని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. దేశ భవిష్యత్తును నిర్మించడంతో పాటు తమ భవిష్యత్తును కూడా నిర్మించు కోవాలని సూచించారు. దేశానికి అవసరమైన నాయకత్వం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత, నైపుణ్యం నేటి యువతలోనే ఉన్నాయని మంత్రి అన్నారు. యువత భవిష్యత్తును నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, ఫిట్ ఇండియా, క్లీన్ ఇండియా వంటి కార్యక్రమాలు యువతలో నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, సృజనాత్మకతను పెంపొందించేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు చేయాల్సిందొక్కటే బాగా చదవాలి, మంచి పౌరులుగా ఎదగాలి అన్నారు.

దేశ భవిష్యత్తు కోసం విద్యార్థులు ప్రధానంగా తమపై తాము దృష్టి పెట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. బాగా చదువుకోవాలి, తల్లిదండ్రులను గౌరవించాలి, ఉపాధ్యాయులను గౌరవించాలి, క్రమశిక్షణ పాటించాలి, పరిశుభ్రతను పాటించాలి, స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని కొనసాగించాలి అని పిలుపునిచ్చారు. విద్యార్థి దశలో సరదా, అల్లరి సహజమేనని, అయితే అది పరిమితుల్లో ఉండాలని మంత్రి చమత్కారంగా సూచిస్తూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. తిరంగా స్ఫూర్తితో ముందుకు సాగుదాం...హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేవలం ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేయడంతో ముగిసిపోయే కార్యక్రమం కాదని, దేశభక్తిని ప్రతి మనసులో నింపే ఉద్యమంగా చూడాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. తిరంగా మన స్వాతంత్ర్యానికి ప్రతీక, మన ఐక్యతకు ప్రతీక, మన త్యాగాలకు ప్రతీక, మన భవిష్యత్తు ఆశలకు ప్రతీక అని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, నేటి యువత తమ ప్రతిభను దేశ నిర్మాణానికి వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. చివరగా తిరంగా ర్యాలీలో పాల్గొన్న ప్రతి పాఠశాల, కళాశాల విద్యార్థిని, విద్యార్థికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. మనందరం భారతమాతను స్మరించుకుంటూ, దేశభక్తి స్ఫూర్తితో ముందుకు సాగుదాం అంటూ విద్యార్థులతో కలిసి భారత్ మాతాకీ జై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఘర్ ఘర్ తిరంగా రాష్ట్ర కన్వీనర్ గుడిసె దేవా ఆనంద్, కాపు రామచంద్రారెడ్డి, బిజెపి సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, ఎంఈఓ గోపాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేషు, బిజెపి పట్టణ మండల అధ్యక్షులు జింక చంద్ర, గొట్లూరు చంద్ర, ఆకులేటి భాస్కర్, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పెమ్మసాని.





**తెనాలి, పెన్ సత్తా, ఆగస్ట్ 14:** ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా తెనాలి లోని చెంచుపేట ప్రాంతంలో గల 30, 31 వార్డులలో గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో వీరు ప్రజలను నేరుగా కలిసి, కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమం వివరాలను తెలియజేస్తూ, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం అనంతరం పెమ్మసాని విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో ఒకవైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం పరుగులు పెడుతున్నాయి అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో లబ్ధిదారులకు రూ. 4 వేల పెన్షన్లను అందిస్తున్నామన్నారు. స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు, తదితర సంక్షేమాలను అందరికి ప్రజలకు అందిస్తున్నాము.

ప్రజలకు తాగు - సాగునీరుకు ఉపయోగపడే విధంగా హంద్రీనీవా, బనకచర్ల, పోలవరం, గుంటూరు ఛానల్ వంటి ఎన్నో ఇరిగేషన్ ప్రాజెక్టులను తీసుకువస్తున్నాము. అయినా సరే ప్రజలకు ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా?, పథకాలు అందుతున్నాయా లేదా?, వంటి ఇబ్బందులను స్వయంగా తెలుసుకునేందుకు ఈ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం తెనాలిలో 150 నివాసాలను స్వయంగా పరిశీలించి, వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నాము. కూటమి ప్రభుత్వ పనితీరు పై 90% కు పైగా ప్రజలు సంతృప్తికర మైన అభిప్రాయాలను వెలిగిచ్చుతున్నారు అని తెలిపారు. అనంతరం ఆలపాటి రాజా మాట్లాడుతూ జూలై 27 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలన పై, సంక్షేమం, అభివృద్ధిని అలాగే గత ప్రభుత్వం వైఫల్యాలు, మన ప్రభుత్వ విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మమేకం అయ్యేందుకుగానూ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని ఈరోజు మన తెనాలిలో పర్యటిస్తున్నారన్నారు. ప్రజల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను ఈ కార్యక్రమంలో భాగంగా తెలుసుకుంటున్నామ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షపు నీరు రోడ్ల పైకి రాకుండా శాశ్వత చర్యలు తీసుకుంటున్నాం.

- నగరం లోని రవి పెట్రోల్ బంక్ వద్ద డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి.
- పనులు నాణ్యతగా చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే దగ్గుపాటి.



**అనంతపురం, పెన్ సత్తా, ఆగస్ట్ 14:** నగరంలో వర్షపు నీరు రోడ్ల పైకి రాకుండా, డ్రైనేజీ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. లక్ష్మీ నగర్ లోని రవి పెట్రోల్ బంక్ వద్ద ఉన్న సర్వీస్ రోడ్డు మార్గంలో చిన్న పాటి వర్షానికే నీరు ముందుకు వెళ్లక రోడ్డు పై చేరేది. ఇది వాహనదారులు, స్థానికులకు తీవ్ర ఇబ్బంది కల్గించేది. ఎమ్మెల్యే దగ్గుపాటి ఇటీవల దీని పై దృష్టి సారించి ఇక్కడ శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేశారు. ఖర్చుకు ఏమాత్రం వెనుకడుగు వేయకుండా భారీ పైప్ లైన్లతో డ్రైనేజీ నీరు ఎంత వచ్చినా సాఫీగా ముందుకు వెళ్లే విధంగా నిర్మాణాలు చేపట్టారు. ఈ పనులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. అక్కడ నిర్మాణ పనుల్లో ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులు జరగాలని ఆదేశించారు. అలాగే పనులు వేగవంతంగా నాణ్యతగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ గత కొన్నేళ్లుగా ఉన్న సమస్యను ఎవరూ పట్టించు కోలేదన్నారు. ప్రజల ఇబ్బంది దృష్ట్యా ఇక్కడ శాశ్వత పరిష్కారం చేపట్టామన్నారు. ఇప్పటికే నగరంలో చాలా చోట్ల ఇలాంటి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## తెనాలిలో ఘనంగా తిరంగా ర్యాలీ.

చెంచుపేట నుంచి ప్రారంభ మైన ర్యాలీ.



**తెనాలి, పెన్ సత్తా, ఆగస్ట్ 14:** నియోజకవర్గం టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా పాల్గొన్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్. జాతీయ జెండాలతో బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, యువకులు. ర్యాలీని ప్రారంభించిన పెమ్మసాని, ఆలపాటి. ర్యాలీలో నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న నేతలు.

## ఆధ్యాత్మిక, దేశ భక్తి కార్యక్రమాల్లో పాల్గొన్న పరిటాల శ్రీరామ్.

- పాండురంగస్వామి ఆలయ పునఃనిర్మాణ కార్యక్రమానికి హాజరు.
- అహోబిలేశ్వరస్వామి నాగుల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరామ్.
- టీడీపీ కార్యాలయం పై జాతీయ జెండా ఎగురవేసిన శ్రీరామ్.







**ధర్మవరం, పెన్ సత్తా, ఆగస్ట్ 14:** ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ నియోజకవర్గంలో జరిగిన పలు ఆధ్యాత్మిక, దేశ భక్తి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ధర్మవరం పట్టణం లోని పురాతన పాండురంగ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా శ్రీరామ్ కు ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన శిలాఫలక ఆవిష్కరణలో పాలొన్నారు. అక్కడ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేశారు. మొత్తం రూ.1.25 కోట్లతో ఈ పనులు చేపట్టినామని నిర్వాహాకులు తెలిపారు. సుమారుగా 8 దశాబ్ధాల చరిత్ర కల్గిన ఆలయ పునర్నిర్మాణం జరుగుతుండటం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. ఆ పాండురంగ స్వామి ఆశీస్సులు పట్టణ ప్రజల పై ఉండాలని, ఆలయం అద్భుతంగా నిర్మాణం జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం ధర్మవరం మండలం కామిరెడ్డిపల్లి గ్రామంలో అహోభిలేశ్వర స్వామి నాగుల ప్రతిష్ఠామహోత్సవ కార్యక్రమంలో కూడా శ్రీరామ్ పాల్గొన్నారు. అర్చకులు, గ్రామస్థులు శ్రీరామ్ కు ఘన స్వాగతం పలుకుతూ ఆలయానికి ఆహ్వానించారు. ముందుగా ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను వీక్షించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో అంతా సమిష్టిగా ఆలయం నిర్మించు కోవడం చాలా సంతోషకరమని, ఆ అహోబిలేశ్వర స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజల పై ఉండాలని ఆకాంక్షించారు. ఆ తర్వాత హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్ ధర్మవరం టీడీపీ కార్యాలయం పై జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తమ ఇళ్లు, కార్యాలయాలపై జాతీయ జెండాలను ఎగురవేయాలన్నారు. మన దేశ సమైక్యతను చాటే విధంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

## ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణం పై మంత్రులు సవిత, జనార్ధన్ రెడ్డి సమీక్ష.

సమీక్షలో పాల్గొన్న ఆర్ అండ్ బి అధికారులు.





**కడప, పెన్ సత్తా, ఆగస్ట్ 14:** జిల్లాలో చేపట్టిన రహదారుల అభివృద్ధి పనుల ప్రగతి పై మంత్రులు జనార్ధన్ రెడ్డి, సవిత ఆరాతీశారు. ఉమ్మడి కపడలో రూ.182.74 కోట్లతో 586 కి.మీ రోడ్లు అభివృద్ధి చేసినట్లు తెలిపిన అధికారులు. రూ. 10.55 కోట్లతో పులివెందుల నియోజకవర్గ పరిధిలో రోడ్ల అభివృద్ధి. ఎన్డిబి రోడ్లకు ఇప్పటికే బిల్లులు చెల్లించిన క్రమంలో పెండింగ్ పనులు వేగవంతం చేయాలన్న మంత్రులు సవిత, జనార్ధన్ రెడ్డి.

జాతీయ రహదారులకు సంబంధించి భూ సేకరణ వేగవంతం చేయాలని ఆదేశం. ఎల్ నినో పరిస్థితులను సానుకూలంగా మార్చుకుని పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు మంత్రుల ఆదేశం.

ఆర్థిక ఇబ్బందులున్నా రహదారుల నిర్మాణానికి సీఎం చంద్రబాబు ప్రాధాన్యం ఇస్తున్నారు అని తెలిపిన మంత్రులు సవిత, జనార్ధన్ రెడ్డి.

## ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి వివరించిన యార్లగడ్డ.

- దావాజీ గూడెంలో రూ.12.92 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్లను ప్రారంభించిన యార్లగడ్డ.
- దావాజీగూడెం--బుద్ధవరం అభివృద్ధికి ఇప్పటికే రూ.3.41 కోట్ల పనులు పూర్తి.

**గన్నవరం, పెన్ సత్తా, ఆగస్ట్ 14:** నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం గన్నవరం మండలం బుద్ధవరం గ్రామ పంచాయతీ పరిధి లోని దావాజీగూడెంలో నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అలాగే తాను చేసిన పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అనంతరం రూ.12.92 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ దావాజీగూడెం ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి అభివృద్ధి రూపంలో ప్రతిఫలం ఇస్తున్నానని అన్నారు. గత ఎన్నికల్లో గ్రామ ప్రజలు భారీ మెజారిటీతో ఆశీర్వదించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టు కోవడమే తన లక్ష్యమని తెలిపారు. రాజకీయ కక్షసాధింపులకు తావు ఇవ్వకుండా ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. వైసీపీ కార్యకర్తల పై కూడా ఒక్క తప్పుడు కేసు పెట్టలేదని స్పష్టం చేశారు. దావాజీగూడెం--బుద్ధవరం గ్రామాల అభివృద్ధికి ఇప్పటికే రూ.3.41 కోట్ల విలువైన పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. నాలుగు 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు కోసం రూ.32 లక్షలు, 180 కొత్త విద్యుత్ స్తంభాల కోసం రూ.18 లక్షలు, 25 కిలో మీటర్ల కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటుకు రూ.15 లక్షలు ఖర్చు చేశామని చెప్పారు. ఎన్‌టిటీఎఫ్ కళాశాల వద్ద బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.96 లక్షలు, 19 సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.80.62 లక్షలు, తాగునీటి సరఫరా, డ్రైనేజీ పనులకు రూ.40.50 లక్షలు, నాలుగు సీసీ డ్రైన్లకు రూ.23 లక్షలు, కల్వర్టు నిర్మాణం, డ్రైనేజీ పనులకు రూ.16 లక్షలు, మంచినీటి ట్యాంకు సంబంధిత పనులకు రూ.14.70 లక్షలు వెచ్చించినట్లు వివరించారు. ఇప్పటికే పూర్తయిన పనులతో పాటు మరో రూ.10.52 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రతిపాదించి మంజూరు చేయించినట్లు వెల్లడించారు. దావాజీగూడెం--బుద్ధవరం ప్రాంతంలో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.45 లక్షలు, సీసీ డ్రైన్ల నిర్మాణానికి రూ.23 లక్షలు, అదనంగా నాలుగు 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లకు రూ.32 లక్షలు, వ్యవసాయ ఫీడర్ విభజనకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. దావాజీగూడెం మీదుగా గన్నవరం--పుట్టగుంట రహదారి అభివృద్ధి పనులు రూ.7 కోట్లతో కొనసాగుతున్నాయని, బుద్ధవరం మీదుగా గన్నవరం--మానికొండ రహదారి అభివృద్ధికి రూ.2.50 కోట్లు తో కొనసాగుతున్నాయని తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో అభివృద్ధే ప్రధాన అజెండాగా పనిచేస్తున్నామని యార్లగడ్డ పేర్కొన్నారు. గత 24 నెలల్లో ప్రజల మధ్యే తిరుగుతూ సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రజాదర్బార్ ద్వారా వేలాది ఫిర్యాదులను పరిష్కరించామని, అధికారుల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. దావాజీగూడెం రైతులు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం విస్తరణ కోసం భూములు ఇచ్చి త్యాగం చేశారని గుర్తు చేశారు. వారి సమస్యలను రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. భూసమస్యలు, పరిహారం, మైక్రో కాలువలు, ఇళ్ల స్థలాల అంశాల పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో హరిత సంకల్పం.

ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం - వనమహోత్సవ వేడుకలు.

**అనకాపల్లి, పెన్ సత్తా, ఆగస్టు 14:** 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న పార్ట్నర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం పాలిటెక్నిక్ కళాశాలలో అత్యంత వైభవంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ ముఖ్య అతిథులుగా హాజరై కళాశాల ఆవరణలో వేప, మర్రి, గానుగ వంటి దేశీయ మొక్కలను నాటి నీరు పోశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ సమాజం, తోటి మనుషుల పట్ల గౌరవం, ఆర్థిక స్వతంత్రత, సోదర భావాలను అలవర్చు కోవాలని పిలుపు నిచ్చారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల భక్తిభావంతో మెలుగుతూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకర మైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు.

కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులందరూ వారి వ్యక్తిగత జీవితం మరియు సమాజం పట్ల ఉన్నత విలువలను కలిగి ఉండి, ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ మాట్లాడుతూ అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో త్వరలోనే అనేక పరిశ్రమలు రాబోతున్నాయని, విద్యార్థులు అందులోని ఉద్యోగ అవకాశాలను అందుపుచ్చుకునేలా సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మలా దేవి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్ రామన్, అనకాపల్లి ఎంపీడీఓ ఆశా జ్యోతి, ఇతర జిల్లా అధికారులతో పాటు కళాశాల ప్రధానాచార్యులు ఐవిఎస్ఎస్ శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో







పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆపదలో ఆదుకోవడమే ప్రజాసేవ మంత్రి సత్యకుమార్.





- రూ.32.69 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి సత్యకుమార్.
- వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడొద్దు ప్రభుత్వం అండగా ఉంది.

**ధర్మవరం, పెన్ సత్తా, ఆగస్టు 14:** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణం లోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొని ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.32,69,279/- లక్షల విలువైన చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ పేద కుటుంబాల్లో తీవ్రమైన అనారోగ్యం సంభవించినప్పుడు వైద్య ఖర్చులు కుటుంబాల పై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని, అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం వారికి ఎంతో భరోసాను కల్పిస్తుందని అన్నారు. ఆపదలో ఉన్న ప్రజలు తాము ఒంటరిగా ఉన్నామనే భావనకు గురికాకుండా ప్రభుత్వం అండగా నిలవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, అవసరమైన సమయంలో వారికి అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. వైద్య చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న సహాయం ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ వైద్య, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యంగా పేదలు మెరుగైన వైద్యం పొందేందుకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముస్తాబైన జిల్లా కలెక్టరేట్.





**అనకాపల్లి, పెన్ సత్తా, ఆగస్టు 14:**80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ పరిసరాలను జాతీయ జెండాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం వేళల్లో విద్యుత్ దీపాలతో కలెక్టరేట్ భవనం, ప్రాంగణం మరింత ఆకర్షణీయంగా కనిపించేలా ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేశారు. దేశ భక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా ప్రాంగణంలో త్రివర్ణ పతాకాలను ఏర్పాటు చేయడంతో పండుగ వాతావరణం నెలకొంది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. జాతీయ పతాకం, దేశభక్తి సందేశాలతో అలంకరించిన కలెక్టరేట్ ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

# డ్రగ్స్, సైబర్ క్రైమ్, పారిశ్రామిక భద్రత పై అవగాహన కార్యక్రమం.




**పరవాడ, పెన్ సత్తా, ఆగస్ట్ 14**: మండలం లోని చిన్నతాడి గ్రామంలో డ్రగ్స్ నిర్మూలన, మద్యం దుష్ప్రభావాలు, సైబర్ క్రైమ్ పారిశ్రామిక భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పరవాడ పోలీస్ స్టేషన్ సీఐ లంక భాస్కర రావు నిర్వహించారు. ఈ సందర్భంగా యువత డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం మరియు సమాజంపై కలిగే దుష్పరిణామాలను వివరించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ చదువు, ఉద్యోగం తో ఉజ్వల భవిష్యత్తు పై దృష్టి సారించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మద్యం సేవించడం వల్ల వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజం పై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అదే విధంగా సైబర్ నేరాల పై అవగాహన కల్పిస్తూ ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరగాళ్ల ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకులు, ఓటీపీ లు సోషల్ మీడియా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ లు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. అదనంగా, ఫార్మా కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులకు పారిశ్రామిక భద్రత పై అవగాహన కల్పించారు. విధులు నిర్వహించే సమయంలో కంపెనీ నిర్దేశించిన సేఫ్టీ సోప్స్, భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వ్యక్తిగత రక్షణ పరికరాలు (పిపిఈ) అయిన హెల్మెట్, సేఫ్టీ షూస్, గ్లౌజులు, గాగుల్స్ తదితర భద్రతా సామగ్రిని తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు లేదా లోపాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీస్తుందని తెలియజేశారు. డ్రగ్స్‌కు సంబంధించిన అక్రమ కార్యకలాపాలు లేదా సైబర్ నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో 112 కు, సైబర్ నేరాలకు సంబంధించి 1930 హెల్ప్‌లైన్‌కు వెంటనే సమాచారం అందించాలని సీఐ లంక భాస్కర రావు సూచించారు.

# ఉపమాక లో నేడు హృదయ కలశం ఊరేగింపు.

**నక్కపల్లి, పెన్ సత్తా, ఆగస్టు 14:**నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో శనివారం ఉదయం పరమ హంస పరివ్రాజికాచార్యులు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి సప్తతి తిరునక్షత్ర మహోత్సవాన్ని పురస్కరించుకుని శంషాబాద్ స్వామి వారి ఆశ్రమం నుండి వచ్చిన హృదయ కలశం ఊరేగింపు జరుగుతుంది.
నక్కపల్లి మండలం శ్రీ వైష్ణవ గోష్ఠి సభ్యులు ఆధ్వర్యంలో ఉదయం తొమ్మిది గంటలకు శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి మాడవీధులలో నిర్వహించే కలశం ఊరేగింపు లో భక్తులు వారి చేతుల మీదుగా శ్రీరామ అని చెప్పుకుంటూ గోముఖ ముద్రతో బియ్యాన్ని తీసి కలశలలో వేసి నీరాజనాలు సమర్పించవలసి ఉంటుందని దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు.
మాడవీధుల్లో భక్తుల ద్వారా వచ్చిన బియ్యంతో పాటు కలశలను దీపావళి రోజున జియ్యర్ స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా మచ్చింతల్ ఆశ్రమం లో వేంచేసి యున్న శ్రీ కోదండరామ స్వామి వారి తో పాటు శంషాబాద్ లో వేంచేసి యున్న 108 దివ్య దేశాల దేవాలయాలలో ప్రత్యేక అభిషేకాలకు, విశేష పూజా కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుంది అని ఆయన చెప్పారు.
ఈసందర్భంగా మండలంలో గల స్వామి వారి శిష్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వలసిందిగా ఆయన కోరారు.



# వైభవంగా గోదాదేవి తిరునక్షత్ర పూజ



**నక్కపల్లి, పెన్ సత్తా, ఆగస్టు 14:** శ్రావణమాసం తొలి శుక్రవారం గోదాదేవి ( ఆండాళ్) అమ్మవారి తిరు నక్షత్ర పూజ వైభవంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానముల అనుబంద దేవాలయమైన ఉపమాకలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఉదయం గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి.సన్నిధిలో ముందుగా విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, తిరుమంజనాలు (అభిషేకం) , నూతన వస్త్ర అలంకరణలు, నాలాయిర దివ్య ప్రబంధ పారాయణలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారికి విశేష ప్రసాద నివేదనలు, తీర్థగోష్ఠి, భక్తులందరికీ ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. శ్రావణమాసం తొలి శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైతుల అంగీకారం లేకుండా పంచాయతీ తీర్మానం ఇవ్వరాదు

కాగిత పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రం అందజేసిన రైతులు




**నక్కపల్లి, పెన్ సత్తా, ఆగస్టు 14:**అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం కాగిత గ్రామ రెవెన్యూ పరిధిలో భూములకు రైతుల అంగీకారం లేకుండా ఇటువంటి పంచాయతీ తీర్మానం ఇవ్వరాదని గ్రామానికి చెందిన పలువు రైతులు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి చిన్నం నాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాగిత రెవెన్యూ పరిధిలో చెరువులు, గెడ్డ వాగులు, రాస్తా, గ్రామ కంతం భూములు సుమారు 17 ఎకరాలు ఏఎంఎన్ఎస్‌కు బదలాయింపు చేస్తున్నట్టు నక్కపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం లెటర్ నెం. 221/2026ఎ, 26/07/2026 తేదీతో ఉన్న నోటీసును కాగిత గ్రామ సచివాలయంలో తేదీ 10/08/2026న ప్రదర్శించడం జరిగిందన్నారు. దీనిపై 15 రోజుల్లోగా రైతుల అభిప్రాయాలు తెలుసుకుని గ్రామపంచాయతీ తీర్మానం ఇవ్వాలని నోటీసులో పేర్కొనడం జరిగిందన్నారు. నోటీసులో పేర్కొన్న తేదీకి ఒకరోజు ముందు రైతులకు తెలియజేయడాన్ని రైతులను మోసం చేయడమే అన్నారు. చెరువులు, నీటి వనరులు, రాస్తాలను ప్రైవేట్ కంపెనీలకు దారా దత్తం చేస్తే వందల ఎకరాల భూములకు నీరు లేక భూములు బీడు వాడతాయన్నారు. ఈ భూముల బదలాయింపు ప్రక్రియకు సంబంధించిన ఏవిధమైన తీర్మానం ప్రజలయొక్క అంగీకారం లేకుండా గ్రామ సభ నిర్వహించకుండా తీర్మానం చేయరాదని ఉద్ఘాటించారు. ఈ నోటీసులో సూచించిన భూములు గ్రామంలో పంటభూములకు సంబంధించి నీటి వనరులైన చెరువులు/గెడ్డలు ఉన్నాయి కావున ఈ విషయపై ఏవిధమైన గ్రామపంచాయతీ నుంచి ఎటువంటి తీర్మానాలు ఇవ్వవద్దని కార్యదర్శిని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ రైతులు దేవవరపు శివ, సత్తిబాబు, వాసు,పోతంశెట్టి బాబ్జి, వీరబాబు, గుమ్మెల్ల జమీలు, పోతంశెట్టి గోవిందు, గంగేశ్వరరావు, సగుర్తి సత్తిబాబు తదితరులు ఉన్నారు.


# ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో కొత్త ఓపి కేంద్రం ప్రారంభించిన-మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం,ఆగస్టు 14 (పెన్ సత్తా)** ధర్మవరం ప్రాంతీయ ఆసుపత్రిలో పేదలకు మరింత వేగవంతంగా, సౌకర్యవంతంగా, నిరంతరాయంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ పి నమోదు కేంద్రాన్ని రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి పేద రోగికి తక్కువ సమయంలో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో ఒకే ఓ పి కౌంటర్ ఉండటంతో రోగుల రద్దీ,వేచి ఉండే సమయం పెరిగేదని, ముఖ్యంగా మహిళలు, పురుషులు,వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ఉద్దేశంతో కొత్త ఓపి కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ధర్మవరం ఏరియా ఆసుపత్రికి గతంలో నెలకు సుమారు 16 వేల నుంచి 18 వేల వరకు గోపిలు నమోదవుతుండగా, ప్రస్తుతం నెలకు 22 వేల నుంచి 24 వేల వరకు గోపిలు నమోదవుతున్నాయని తెలిపారు.
కొత్త ఓపీ నమోదు కేంద్రంలో మహిళలు, పురుషులు,వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక కౌంటర్లు, ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఒకసారి రోగి రికార్డు డిజిటల్‌గా నమోదైతే, భవిష్యత్తులో అదే రోగి ఆసుపత్రికి వచ్చినప్పుడు గత వైద్య చరిత్రను సులభంగా పరిశీలించవచ్చని తెలిపారు.
అదేవిధంగా ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కోసం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు.
నేత్ర, అవయవ దానంలో ధర్మవరం ముందంజలో ఉంది అన్నారు.
ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంట్ తిప్పేంద్ర నాయక్, సిఎస్ ఆర్ఎంఓ. డాక్టర్.హరి శ్రీనివాస్, హెచ్ డి ఎస్ కమిటీ సభ్యులు ఏపీఎంఎస్ఐడిసి డిఈఈ నవీన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ భాగ్యలక్ష్మి,డాక్టర్ నరసింహులు,డాక్టర్ సోనియా,ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



**ధర్మవరం, ఆగస్టు 14 (పెన్ సత్తా)**పట్టణంలోని 37 వార్డ్ మారుతి నగర్‌లో నిర్వహించిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమమునకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం మహోత్సవ ప్రాంగణంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా భక్తి, ఆధ్యాత్మికతతో నిండిన వాతావరణంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

# వికసిత్ భారత్ కోసం దేశప్రజలంతా పనిచేయాలి

ఉగ్రవాదులు, వారికి సహాయం చేసేవారు ఎక్కడ దాక్కున్నా సరే, వారి చర్యల ఫలితాలను అనుభవించక తప్పదనే బలమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్ వారికి? పంపిందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉద్ఘాటించారు. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడమనేది దేశ ప్రయోజనాలకు, ముఖ్యంగా రైతుల ప్రయోజనాలకు ఒక నిర్ణయాత్మకమైన చర్య అని పేర్కొన్నారు. సత్యం, న్యాయాన్ని కాపాడటంలో భారత్ ఎప్పుడూ ముందుంటుందని ముర్ము స్పష్టం చేశారు. ఈ మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతిని శుక్రవారం రాత్రి ప్రసంగించారు.

పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ముర్ము ప్రస్తావించారు. ఆ సమయంలో భారత సాయుధ దళాలు కచ్చితత్వంతో వ్యవహరించగల సామర్థ్యాన్ని ప్రదర్శించిందని ఆమె కొనియాడారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతు ఇచ్చేవారికి ఇది ఒక స్పష్టమైన, గట్టి సందేశమని అన్నారు. ఉగ్రవాదానికి ఆశ్రయమిచ్చే దేశంతో సింధు జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం దేశ ప్రయోజనాల దృష్ట్యా, ముఖ్యంగా మన రైతులకు ఎంతో మేలు చేస్తుందని రాష్ట్రపతి చెప్పారు. పాక్?, సరిహద్దు ఉగ్రవాదానికి పూర్తిగా స్వస్తి చెప్పేంతవరకు ఈ ఒప్పందం నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపిందన్నారు. తన 16 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ భూమిలో 80 శాతానికి, మొత్తం నీటి వినియోగంలో 93 శాతానికి సింధు నదీపైనే ఎక్కువగా ఆధారపడిన పాకిస్థాన్‌కు ఈ నిర్ణయం గట్టి దెబ్బ అని చెప్పవచ్చు.

**'వికసిత్ భారత్ కోసం దేశప్రజలంతా పనిచేయాలి'**



వికసిత్ భారత్ లక్ష్యసాధన కోసం దేశప్రజలంతా పనిచేయాలని ముర్ము పిలుపునిచ్చారు. ఆమె సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. దేశంలో ఇప్పటికే 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేసినట్లు పేర్కొన్న రాష్ట్రపతి కొత్తగా మరో 3కోట్ల మందిని లక్షాధికారులను చేయాలనే లక్ష్యం దిశగా పయనిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు భారత్‌లోనే జరుగుతున్నాయని రాష్ట్రపతి గుర్తు చేశారు. దేశాన్ని నక్సల్ రహితంగా మార్చడం గొప్ప విజయంగా అభివర్ణించారు. పబ్లిక్ పరీక్షల్లో అవకతవకల నివారణకు పెద్దఎత్తున సంస్కరణలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. మన విద్యార్థులే మన దేశ భవిష్యత్ నిర్మాతలని పేర్కొన్నారు. "మనం మన కలలను సాకారం చేసుకునే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. భారత్‌ను అత్యుత్తమ దేశంగా తీర్చిదిద్దాలనే స్ఫూర్తితో పనిచేయాలి. అప్పుడే దేశ స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత చేకూరుతుంది. నిబద్ధత గల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అభివృద్ధికి బాటలువేసే శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, వైద్యసేవల్లో ఉన్న డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలు, శ్రమించే కార్మికులు, రైతులు అలుపెరగని కృషితో జాతి నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు. క్రీడాకారులు, శిల్పులు, కళాకారులు, మార్గనిర్దేశంచేసే మేధావులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే ఉద్యోగులు, ప్రజా సంక్షేమం కోసం అంకితమైన ప్రజాప్రతినిధులు, న్యాయవ్యవస్థకు సంబంధించిన సిబ్బంది, అంకితభావంతో పనిచేసే సివిల్ సర్వెంట్లు, ఆర్థికవ్యవస్థకు తోడ్పడే చిన్నాపెద్దా పెట్టుబడిదారులు, సామాజిక సేవకులు, స్వచ్ఛతా అభియాన్‌లో ముందుండే కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు దేశప్రగతిలో కీలకపాత్ర పోషిస్తున్నారు" అని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. అలాగే, దేశంలో నక్సల్ ప్రభావం తగ్గడంపై ముర్ము ప్రస్తావించారు. "భారతదేశాన్ని నక్సల్ రహిత దేశంగా మార్చడం ఒక గొప్ప విజయం. ఒకప్పుడు నక్సలిజం బారిన పడిన ప్రాంతాల్లో నేడు ఉత్సాహం వెల్లివిరుస్తోంది. ఈ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి జరుగుతోంది" అని ఆమె తెలిపారు. "జన్‌ధన్ ద్వారా దేశవ్యాప్తంగా 59 కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు అందించాం. 80 కోట్ల మందికి రేషన్ సరకులు అందజేస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 60 కోట్ల మందికి వైద్యసేవలు అందుతున్నాయి. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలు బలోపేతమయ్యాయి. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగాలి" అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# కొలంబియాకు అండగా భారత్

విదేశాంగ మంత్రిత్వ శాఖ నిర్వహించిన తాజా మీడియా సమావేశంలో భారత్‌కు సంబంధించిన పలు కీలక అంతర్జాతీయ, ద్వైపాక్షిక అంశాలపై స్పష్టత ఇచ్చింది. కొలంబియాలో ఇటీవల సంభవించిన భారీ భూకంపం నేపథ్యంలో భారత్ 20 మెట్రిక్ టన్నుల సహాయక సామగ్రిని పంపినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. బంగ్లాదేశ్ అదనపు డీజిల్ కావాలని చేసిన అభ్యర్థనపైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. ఇండస్ వాటర్ ట్రీటీపై (సింధూ జలాల ఒప్పందం) భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని మరోసారి స్పష్టం చేశారు. ఇంకా ఏయే అంశాలపై మాట్లాడారో పూర్తి వివరాల్ని చూద్దాం.

కొద్ది రోజుల కిందట కొలంబియాలో సంభవించిన భూకంపంపై భారత్ తీవ్ర సానుభూతి వ్యక్తం చేసింది. భూకంపంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఎంఈఏ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ సంతాపం తెలిపారు. సహాయక చర్యల్లో భాగంగా వైద్య సామగ్రి, మెడికల్ పరికరాలు సహా మొత్తం 20 మెట్రిక్ టన్నుల మేర సహాయక సామగ్రిని ఆ దేశానికి పంపినట్లు వెల్లడించారు. ఇతర ఏ సహాయమైనా అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని జైస్వాల్ స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌లో ఇంధన సంక్షోభం నేపథ్యంలో అదనంగా డీజిల్ కావాలని ఆ దేశం చేసిన విజ్ఞప్తిపై ఎంఈఏ స్పందించింది. భారత్, బంగ్లాదేశ్ మధ్య ఇప్పటికే డీజిల్ సరఫరా కొనసాగుతోందని తెలిపిన జైస్వాల్, అదనంగా కావాలని చేసిన అభ్యర్థనను భారత్ పరిశీలిస్తుందని స్పష్టం చేశారు. ముందుగా దేశీయ అవసరాలు, రిఫైనింగ్ సామర్థ్యం, దేశంలో అందుబాటులో ఉన్న డీజిల్ పరిమాణం వంటి అంశాల్ని పరిగణనలోకి తీసుకొని తర్వాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఎంఈఏ భారత వైఖరిని వెల్లడించింది.

**ఇండస్ వాటర్ ట్రీటీపై అదే మాట**

సింధూ జలాల ఒప్పందం విషయంలో భారత్ వైఖరిలో



ఎలాంటి మార్పు లేదని కేంద్ర విదేశాంగ శాఖ మరోసారి ఉద్ఘాటించింది. ఇప్పటికే ఈ ఒప్పందంపై భారత ధోరణి గురించి పలుమార్లు వెల్లడించిందని, దీంట్లో ఎలాంటి మార్పు లేదని పేర్కొంది. పాకిస్థాన్ సరిహద్దు బయట ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిలో నియంత్రించే వరకు దీని ఊసు ఎత్తొద్దని గతంలోనే భారత్ తేల్చిచెప్పింది.

**వైట్‌హౌస్ రిపోర్టుపై ఏం చెప్పిందంటే?**

అమెరికా వైట్‌హౌస్ విడుదల చేసిన 'ది గ్రేట్ ట్రాన్స్‌షిప్‌మెంట్ స్కామ్' రిపోర్ట్‌పై భారత్ స్పందించింది. సుంకాల ఎగవేతకు సంబంధించిన నివేదికలో చేసిన ఆరోపణలు, అందులో అనుసరించిన విధానాన్ని భారత్ నిశితంగా పరిశీలిస్తుందని విదేశాంగ శాఖ బదులిచ్చింది. ఏదైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే భారత చట్టాలకు అనుగుణంగా నడుచుకుంటామన్నారు. విదేశీ విరాళాల నియంత్రణ చట్టానికి సంబంధించిన ప్రశ్నపై కూడా విదేశాంగ శాఖ బదులిచ్చింది. భారత్‌కు సంబంధించిన శాసనపరమైన అంశాలు దేశ అంతర్గత వ్యవహారాలని, వాటిపై నిర్ణయం తీసుకునే అధికారం భారత పార్లమెంటుకు ఉందని జైస్వాల్ తెలిపారు. ఈ అంశంపై తప్పుదారి పట్టించే రిపోర్ట్‌ను పట్టించుకోవద్దని సూచించారు. బంగ్లాదేశ్ ప్రధానికి భారత్ ద్వైపాక్షిక పర్యటన కోసం ఆహ్వానం పంపినట్లు జైస్వాల్ తెలిపారు. బ్రిక్స్ సమిట్ అవుట్‌రీచ్ సెషన్‌కు హాజరయ్యేందుకు కూడా బంగ్లాదేశ్ ప్రధానిని భారత్ ఆహ్వానించింది.

**అఫ్గానిస్థాన్, రష్యా, సింగపూర్, నేపాల్‌తో సంబంధాలపై**

ఇక అఫ్గానిస్థాన్‌తో కొన్ని నెలలుగా కీలక సంప్రదింపులు, పర్యటనలు కొనసాగుతున్నాయని ఎంఈఏ తెలిపింది. ఇరు దేశాల మధ్య అభివృద్ధి సహకారం, వాణిజ్యం, కనెక్టివిటీ తదితర రంగాల్లో భాగస్వామ్యం మరింత బలపడిందని జైస్వాల్ చెప్పారు. ప్రస్తుతం ఆ దేశంతో భారత్‌కు మంచి సంబంధాలే ఉన్నాయని, భవిష్యత్తులోనూ అదే కొనసాగించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేసిన నార్తర్న్ సీ రూట్ వ్యాఖ్యలపై కూడా జైస్వాల్ స్పందించారు. దీనిపై రష్యాతో చర్చలు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. రష్యాతో భారత్‌కు పలు రంగాల్లో సహకారం ఉందని, ఇతర సంబంధిత అంశాల్లో కూడా చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నేపాల్‌తో భారత సంబంధాలపైనా ఎంఈఏ కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు చాలా బలమైనవి, చారిత్రక నేపథ్యం ఉన్నవని, ప్రజల మధ్య కూడా మంచి అనుబంధం ఉందని వివరించింది. ఏమైనా సమస్యలు ఉంటే కూర్చొని చర్చించుకోవాల్సిన అవసరం ఉంటుందని జైస్వాల్ స్పష్టం చేశారు. ఇక సింగపూర్‌తో మరింత సమన్వయం కోసం రెండు దేశాల నుంచి పలువురు మంత్రుల సమక్షంలో చర్చలు జరగాల్సి ఉందన్నారు. చివరగా జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో హరియాణాకు చెందిన భారత సంతతి వ్యక్తి కత్తిపోట్లకు గురై మరణించిన ఘటనపై కూడా విదేశాంగ శాఖ స్పందించింది. ఈ ఘటనపై రణధీర్ జైస్వాల్ విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనల్లో విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లు భారత పౌరుల సంక్షేమం, వారి కుటుంబల యోగక్షేమాల కోసం పనిచేస్తాయని జైస్వాల్ తెలిపారు.

# భారత్ సహనాన్ని బలహీనత అనుకోవద్దు

భారత్ ఎల్లప్పుడూ శాంతిని కోరుకుంటుందని, కానీ దాన్ని ఎవరైనా చేతగానితనంగా భావిస్తే సహించేది లేదని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ స్పష్టం చేశారు. అవసరమైతే శత్రువుల స్థావరాల్లోకి దూసుకెళ్లి మరీ దెబ్బకొట్టే సత్తా భారత్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం "డీక్లాసిఫైడ్: ఆపరేషన్ సిందూర్" అనే డాక్యుమెంటరీ సిరీస్ కోసం ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ధోబాల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడికి కారణమైన వారిని, ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా నాశనం చేయడమే ఆపరేషన్ సిందూర్ లక్ష్యమని ధోబాల్ పేర్కొన్నారు. దాదాపు 88 గంటల పాటు సాగిన పోరాటంలో భారత సైనికులు శత్రు మూకలను మట్టికరిపిం చిందని తెలిపారు. అయితే, ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన చారిత్రాత్మక సైనిక వ్యూహాలు, నిర్ణయాల వెనుక ఉన్న అసలు కథను ఈ డాక్యుమెంటరీ సిరీస్ ద్వారా తెలియజేయనున్నారు. ఆగస్టు 15న(శనివారం) రాత్రి 9 గంటలకు డిస్కవరీ ఛానెల్, డిస్కవరీ ప్లెస్‌లో ప్రసారం కానుంది. కాగా, ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడికి భారత్ గట్టి బదులిచ్చింది. గతేడాది మే 7వ తేదీ తెల్లవారుజామున పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. ఇరు దేశాల మధ్య దాదాపు 88 గంటల పాటు కొనసాగిన ఈ సైనిక ఉద్రిక్తత, మే 10 సాయంత్రం ఒక అవగాహనకు రావడంతో ముగిసింది.

**పాకిస్థాన్‌కు గట్టి కౌంటర్ ఇచ్చిన భారత్**

ఇదిలా ఉండగా, సింధు జలాల ఒప్పందంపై పాకిస్థాన్? ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యాలను భారత్ తిప్పికొట్టింది. సింధు జలాలపై ఆందోళన వ్యక్తం చేసే ముందు, ఉగ్రదాడుల్లో చిందించిన ప్రతి భారతీయుడి రక్తపు బొట్టుకు ఇస్లామాబాద్? సమాధానం చెప్పాలని కేంద్ర మాజీ మంత్రి ఎం.జె. అక్బర్? వ్యాఖ్యానించారు. రక్తం, నీరు కలిసి



ప్రవహించవని పాక్?కు గట్టి కౌంటర్? ఇచ్చారు. పాకిస్థాన్‌కు దక్కాల్సిన ప్రతి నీటి బొట్టూ తమకు రెడ్ లైనే అని షరీఫ్ గురువారం అన్నారు. తాము శాంతిని కోరుకుంటున్నామని, అయితే తమ సార్వభౌమాధికారానికి ముప్పు వాటిల్లితే మాత్రం చూస్తూ ఊరుకోమని వ్యాఖ్యానించారు. 2025లో భారత్‌తో జరిగిన ఘర్షణలో పాకిస్థాన్ పైచేయి సాధించిందని, భవిష్యత్తులోనూ ఏవైనా దాడులకు దిగితే అంతకంటే గట్టిగా బుద్ధి చెబుతామని షరీఫ్ అన్నారు.

సొంత దేశంపైనే బాంబులు వేసుకునే ఏకైక దేశం పాకిస్థాన్ ఇదిలా ఉండగా, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో చెలరేగిన హింస గురించి అక్బర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ సొంత దేశంపైనే బాంబులు వేసుకునే ఏకైక దేశం పాకిస్థాన్ అని ఆరోపించారు. గడిచిన 24 గంటల్లోనే పాక్? తనపైనే(బలూచిస్థాన్)లో బాంబుల వర్షం కురిపించిందని దుయ్యబట్టారు. పాక్ దయనీత స్థితిలో ఉందని, అంతర్గత సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని అన్నారు. బలూచిస్థాన్ లోని 80 శాతానికి పైగా ప్రాంతంపై ఇస్లామాబాద్‌కు నియంత్రణ లేదని ఆరోపించారు. ఆ ప్రాంతంలో పాక్ సైన్యం జరిపిన దాడుల్లో చిన్న పిల్లలతో సహా 20 మందికి పైగా పౌరులు మరణించారని బలూచ్ మానవ హక్కుల కార్యకర్త జారా తెలిపిన వివరాలను అక్బర్ వెల్లడించారు.

ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఒకవైపు ఖైబర్ పఖ్తుంక్వా, బలూచిస్థాన్, పీఓకేలో తీవ్ర అశాంతి పరిస్థితులు, మరోవైపు మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైలులో ఉండటం వంటి తీవ్ర రాజకీయ, ఆర్థిక సంక్షోభాలు నడుస్తున్నాయని అక్బర్ అన్నారు. అయితే, వీటన్నింటిని కప్పిపుచ్చుకోవడానికే షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నీటి వివాదాన్ని తెరపైకి తెచ్చారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## రాష్ట్రపతి ప్రసంగం దేశ బలానికి నిదర్శనం



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి చేసిన ప్రసంగంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. రాష్ట్రపతి ప్రసంగంలోని ఆలోచనలు దేశ బలానికి, ప్రతి భారతీయుడి ఆకాంక్షలకు నిదర్శనమని ఆయన కొనియాడారు. శుక్రవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రధాని స్పందించారు. "స్వాతంత్ర్య దినోత్సవ వేళ రాష్ట్రపతి చాలా ఉత్తేజకరమైన, ఆలోచింపజేసే ప్రసంగం చేశారు. ఆమె ఆలోచనలు మన దేశ శక్తిని, ప్రతి భారతీయుడి ఆకాంక్షలను ప్రతిబింబిస్తాయి. వికసిత భారత్ నిర్మాణం కోసం పునరంకిత భావంతో పనిచేయడానికి ఆమె సందేశం మనందరికీ స్ఫూర్తినిస్తుంది" అని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. అంతకుముందు, తన ప్రసంగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత దశాబ్ద కాలంలో దేశం సాధించిన ప్రగతిని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ, భారతదేశం వేగవంతమైన, సమ్మిళిత ఆర్థిక వృద్ధిని సాధించిందని తెలిపారు. "వికాస్ మరియు విరాసత్" (అభివృద్ధి, వారసత్వం) సమన్వయంతో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. 'వికసిత భారత్ @ 2047' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలందరూ సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలు, యువత, పేదలు, రైతుల సంక్షేమ పథకాలను రాష్ట్రపతి ప్రముఖంగా ప్రస్తావించారు. గత పదేళ్లలో 25 కోట్లకు పైగా ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని గుర్తుచేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక సమ్మిళిత పథకమైన 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన' కింద సుమారు 59 కోట్ల మంది బ్యాంకు ఖాతాలు తెరిచారని, వీరిలో 32 కోట్లకు పైగా మహిళలు ఉన్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్ చట్టం ద్వారా రాజకీయాల్లో వారి భాగస్వామ్యం పెరిగిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తోందని అన్నారు. ఇటీవల జరిగిన పేపర్ లీక్ ఘటనలను ప్రస్తావిస్తూ, పరీక్షా వ్యవస్థలో అవకతవకలను అరికట్టి, పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని యువతకు భరోసా ఇచ్చారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించడం వల్ల పెట్టుబడులు పెరిగి, ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యాయని తెలిపారు. దేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారేనని, వారి శక్తితో స్టార్టప్ వ్యవస్థ దేశ స్వర్ణ భవిష్యత్తుకు బాటలు వేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రపంచ యవనికపై భారత్‌ను అగ్రగామిగా నిలబెట్టేందుకు పౌరులందరూ తమ వంతు కృషి చేయాలని రాష్ట్రపతి తన ప్రసంగంలో పిలుపునిచ్చారు.

## 'రెడ్ లైన్' దాటితే వరల్డ్ మ్యాప్‌లోనే ఉండరు..



సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో పాకిస్థాన్ చేసిన బెదిరింపు వ్యాఖ్యలపై భారత రాజకీయ నేతలు తీవ్రంగా స్పందించారు. ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా పాకిస్థాన్‌ను ప్రపంచ పటం నుంచే తుడిచిపెడతామని పార్టీలకతీతంగా నేతలు ముక్తకంఠంతో హెచ్చరించారు. సింధు జలాల అంశం తమ దేశానికి 'రెడ్ లైన్" అని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలకు భారత నేతలు గట్టిగా బదులిచ్చారు. పాకిస్థాన్ తన గడ్డపై నుంచి ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టేంత వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేతలోనే ఉంటుందని భారత్ ఎప్పటినుంచో స్పష్టం చేస్తోంది. ఈ విషయంపై ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడిన కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్, "భారత్ తన జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగానే పనిచేస్తుంది. అసలు పాకిస్థాన్ స్థాయి ఎంత? ప్రపంచంలో ఏ శక్తి ఉన్నా సరే.. మేము మా ప్రయోజనాల కోసమే పనిచేస్తాం, వాటిని దృఢంగా కాపాడుకుంటాం" అని తేల్చిచెప్పారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ఆర్.పి. సింగ్ పాకిస్థాన్‌ను విమర్శిస్తూ, "గతేడాది జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ పరిస్థితి ఏమైందో షెహబాజ్ షరీఫ్ మరిచిపోయి ఉండొచ్చు. వారి ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు ఎలా ధ్వంసమయ్యాయో గుర్తు చేసుకోవాలి. ఇప్పుడు ఎలాంటి దుస్సాహసానికి ప్రయత్నించినా, పాకిస్థాన్ ప్రపంచ పటం నుంచే శాశ్వతంగా కనుమరుగవుతుంది" అని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేయడానికి బలమైన కారణం ఉంది. పాకిస్థాన్ వైపు నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఇటీవల కశ్మీర్‌లో అమాయకుల ప్రాణాలను బలిగొన్న దాడుల నేపథ్యంలో, పాకిస్థాన్‌తో సంబంధాలు కొనసాగించడం భారత్‌కు చాలా కష్టం" అని ఆయన వివరించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ, "'ఆపరేషన్ సిందూర్'లో మన భారత సైన్యం వారికి ఎరుపు, పసుపు, నీలం.. అన్ని రకాల లైన్లను ఎలా చూపించిందో మీరు చూసే ఉంటారు. కాబట్టి, పాకిస్థాన్ చెప్పేది భారత్ సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. వారు చేసే ప్రతి పనికి వెయ్యి రెట్ల బలంతో గట్టి సమాధానం చెప్పే సామర్థ్యం భారత్‌కు ఉంది. ఈ విషయంలో యావత్ దేశం భారత ప్రభుత్వానికి, భారత సైన్యానికి అండగా నిలుస్తుంది" అని ఐఏఎన్ఎస్‌కు తెలిపారు. ఇటీవల, అమెరికాలో భారత రాయబారి వినయ్ క్వాత్రా మాట్లాడుతూ, 1960లో సద్భావన, స్నేహ స్ఫూర్తితో ఈ ఒప్పందం కుదిరిందని, కానీ గత 50 ఏళ్లుగా పాకిస్థాన్ ఈ స్ఫూర్తిని నాశనం చేసిందని పేర్కొన్నారు. ఒప్పందాన్ని నిలిపివేయడం అనేది పాకిస్థాన్ ప్రవర్తన వల్ల ఇప్పటికే నాశనమైన వాస్తవాన్ని అంగీకరించడమేనని ఆయన వ్యాఖ్యానించారు.

## దేశ యువతను తప్పుదోవ పట్టించేందుకు నా మాటలను వక్రీకరిస్తున్నారు

కోర్టు విచారణల సందర్భంగా చేసిన మౌఖిక వ్యాఖ్యలను సరైన సందర్భం లేకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. తన వ్యాఖ్యలను తప్పుగా ఉటంకించి, దురుద్దేశంతో దేశ యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. 2026 మే 15న సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సందర్భంగా జస్టిస్? సూర్యకాంత్ యువతపై కీలక వ్యాఖ్యలు చేశారు. అవి తీవ్ర చర్చకు దారితీశాయి. ముఖ్యంగా యువత నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. అనంతరం వ్యంగ్యంగా 'కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)' అనే పేరుతో ఆన్‌లైన్ ఉద్యమం ప్రారంభించారు. "ఈ రోజుల్లో సరైన సందర్భం లేకుండానే కోర్టు విచారణల క్లిప్పులు సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్నాయి. నా వ్యాఖ్యలను తప్పుగా వక్రీకరించి, నేను చెప్పని విషయాన్ని చెప్పినట్లుగా చిత్రీకరించారు. ఇది అత్యంత దురదృష్టకరం. ముఖ్యంగా, ఇది దేశ యువతను తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న దురుద్దేశపూరిత ప్రయత్నం."

**'మీడియా బాధ్యతాయుతంగా వార్తలు అందించాలి'**

అయితే, న్యాయపరమైన కార్యకలాపాలపై బాధ్యతాయుతంగా వార్తలు అందించాలని మీడియాకు సూచించారు. సమాజంలో సామరస్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడి విధి అని అన్నారు. "మీరు సోషల్ మీడియా, ప్రింట్ మీడియా, మరే ఇతర మీడియాలో ఉన్నా లేదా కేవలం ఒక సాధారణ పౌరుడైనా, మనందరికీ హక్కులు, రాజ్యాంగబద్ధమైన విధులు, బాధ్యతలు ఉన్నాయి. మనం హక్కుల గురించి మాట్లాడినప్పుడు, వాటికి అనుగుణంగా బాధ్యతలను నిర్వర్తించే సామర్థ్యం కూడా మనకు ఉండాలి.

## సంపాదకీయం

తీవ్ర ధ్రువీకరణ రాజకీయాల యుగంలో మరో అనివార్యమైన ఘర్షణాత్మక రాజకీయ ప్రదర్శనతో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిశాయి. జులై 20న ప్రారంభమైన సమావేశాలు ఆగస్టు 13న ముగిసేనాటికి, గతంలో ఎన్నో సమావేశాలు ఇంతకంటే అధ్వాన్నంగా జరిగాయన్న సంగతి ఏమాత్రం ఓదార్పు కాదు. ఉభయసభలు సజావుగా పనిచేసేలా సహేతుకమైన రాజీకి రావడంలో ప్రభుత్వం, ప్రతిపక్షం.. చూపిన మొండితనం, వైఖరిపరమైన సమస్యను బహిర్గతం చేస్తోంది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విద్యార్థి ఆందోళనలపై చర్చించే విషయంలో నెలకొన్న ప్రతిష్టంభన, చివరికి సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించినందుకు ప్రతిపక్షాన్ని నిందిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. జంతర్‌మంతర్ ఆందోళనకారులపై, తర్వాత జార్ఖండ్ ఉద్యోగార్థులపై పోలీసు దురాగతంపై స్వేచ్ఛాయుత, నిష్కపటమైన చర్చకు ప్రభుత్వం మొదటినుంచీ వెనుకంజ వేయడం వల్లే, 12 బిల్లులు ఆమోదం పొందినా, ఉభయసభల్లో అర్థవంతమైన చర్చ జరిగింది కేవలం ఒక్క బిల్లుపైనే అనే దుస్థితికి కారణమైంది. లోక్‌సభ ఉత్పాదకత కేవలం 19 శాతానికి, రాజ్యసభ 39 శాతానికి పరిమితం కావడం గమనార్హం. దేశం తనను తాను పార్లమెంటరీ, లౌకిక, ప్రజాస్వామిక గణతంత్రంగా గర్వంగా చెప్పుకోవాలంటే పార్లమెంటు సాధారణంగా పనిచేయడం అత్యంత ప్రాథమిక అవసరం. అయితే, అహంకార పూరిత ప్రవర్తనా సమస్య దీన్ని బందీగా మార్చేసింది. విద్యార్థి ఆందోళనలపై హింసాత్మక స్పందనకు బాధ్యతను తప్పించుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే, నీట్, రాష్ట్ర నియామక పరీక్షా వ్యవస్థల విశ్వసనీయతపై ఆందోళనకారులు లేవనెత్తిన ప్రశ్నలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూసిన ప్రతిపక్షం కూడా ప్రతిష్టంభనలో భాగస్వామిగా నిలిచింది.

మూడు వారాలపాటు సాగిన నిరంతర నాటకంతో, చట్టసభ కార్యకలాపాలు నిర్వహించడానికి కనీస సభ్యతా ఒప్పందం లేకపోవడంపై ప్రజలు విసిగిపోయి ఉండొచ్చు. పార్లమెంటు నిర్వహణకు రోజుకు దాదాపు రూ.9 కోట్లు ఖర్చవుతుందని అంచనా. కానీ ఇచ్చిపుచ్చుకునే మౌలిక స్ఫూర్తి సభాగృహాల నుంచి బయటకు వెళ్లిపోయినందుకు చెల్లించాల్సిన మూల్యమిదే. లోక్‌సభ కంటే రాజ్యసభ రెట్టింపు ఉత్పాదకతతో పనిచేయకపోతే, రాజ్యసభలో ప్రతిపక్ష నేత, దళిత సామాజిక వర్గానికి చెందిన మల్లికార్జున ఖర్గేను అవమానించిన ఘటన జాతీయస్థాయిలో వెలుగులోకి వచ్చేదే కాదు. ఖర్గే హల్ద్వానీలోని రామ్‌లీలా మైదాన్‌లో ప్రసంగించిన వేదికపై, ఆయన ప్రసంగం అనంతరం 'శుద్ధీకరణ' కార్యక్రమం నిర్వహించారన్న ఆరోపణ తీవ్ర దుమారం రేపింది. ఏ మతాన్నిగానీ, ఏ సామాజిక వర్గాన్నిగానీ తాను పేర్కొనలేదని, అయినా బీజేపీకి చెందిన వ్యక్తులు వేదికను శుద్ధి చేశారని, హవన్ నిర్వహించారని ఖర్గే రాజ్యసభలో ఆవేదన వ్యక్తం చేశారు. "ఇదేనా ప్రజాస్వామ్యం పనిచేసే తీరు? రాజ్యాంగాన్ని మీరు ఎలా కాపాడుతున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. అస్పృశ్యతా నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి, బాధ్యులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై సభానేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందిస్తూ, బీజేపీ ఇలాంటి కార్యకలాపాలను సమర్థించదని, ఈ ఘటనపై దర్యాప్తు చేపడతామని హామీ ఇచ్చారు. అధికార పార్టీ ఈ ఘటనను ఖండించి, దర్యాప్తునకు

### బాధ్యత ఇరువైపులా..


హామీ ఇచ్చినా, వేగంగా ఆధునికతవైపు అడుగులేస్తున్న దేశంలో ఇలాంటి వివక్షాపూరిత ఆచారాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయన్న వాస్తవం ఏమాత్రం ఊరటనివ్వదు. కులాధారిత వివక్షనుంచి మనం ఇంకా పూర్తిగా విముక్తి పొందని సమాజంగానే మిగిలిపోయామన్న చేదు నిజాన్ని ఇది మరోసారి బయటపెట్టింది.

'వందేమాతరం' గీతాలాపన సమయంలో ప్రధాని మోదీతోసహా హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత ఖర్గేతోసహా అందరూ హాజరై, హుందాగా నిలబడటం ఒక వైరుధ్యంగా కనిపిస్తుంది. గీతాలాపన ముగిసిన వెంటనే విద్యార్థి ఆందోళనలపై సమాధానం చెప్పాలంటూ ప్రతిపక్ష ఎంపీలు అమిత్ షాపై నినాదాలు చేయడం, "క్షమాపణ చెప్పండి", "లాఠీచార్జికి ఆదేశాలిచ్చింది ఎవరు" అని నినదించడం, అధికార పక్షం ప్రతి నినాదాలతో బదులివ్వడం జరిగింది. చివరికి స్పీకర్ ఓం బిర్లా సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, సభా కార్యకలాపాలకు అన్యాయంగా అంతరాయం కలిగించినందుకు కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యతని, ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉన్నప్పుడు ప్రతిపక్షం చర్చనుంచి "పారిపోవడం" దేశ చరిత్రలో ఇదే మొదటిసారని విమర్శించారు. అయితే, ప్రభుత్వం నిజంగా చర్చకు సిద్ధంగా ఉంటే, విద్యార్థి ఆందోళనలపై పోలీసు బలప్రయోగంపై ఎందుకు నిష్కపటమైన చర్చకు వెనుకంజ వేసిందన్న విపక్ష ప్రశ్నకు సమాధానం లేదు. ఇరుపక్షాలూ ఒకరిపై ఒకరు నిందలు మోపుకుంటూ, తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునే యత్నం చేయడమే ఈ మొత్తం వ్యవహారంలో కనిపిస్తోన్న వైఫల్య సారాంశం.

రాజ్యసభలో మైనింగ్ అండ్ మినరల్స్ సవరణ బిల్లువంటి కీలక బిల్లు గందరగోళం మధ్యే ఆమోదం పొందడం, సభ సజావుగా సాగకపోయినా ప్రభుత్వం తన అజెండాను ముందుకు నెట్టగలిగిందనే వాస్తవాన్ని స్పష్టం చేస్తుంది. అంటే, అసలైన నష్టం ప్రభుత్వానికి కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థకే వాటిల్లుతోంది. చర్చ లేకుండా బిల్లులు ఆమోదం పొందడం, ప్రతిపక్షం అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి తగినంత అవకాశం లభించకపోవడం, పార్లమెంటు అనే వేదిక తన అసలు ప్రయోజనాన్ని కోల్పోతున్న సంకేతం! దుమారం రేపిన అంశాలపై లోతైన చర్చ జరగకపోవడం వల్ల, వాటికి పరిష్కారం లభించకపోగా, ప్రజల్లో అపనమ్మకం మరింత పెరుగుతుంది. బాధ్యతల మారటానికే పరిమితం కాకుండా, ఇరు పక్షాలూ చట్టసభ కార్యకలాపాలను నిర్వహించే విషయంలో ఒక ఉమ్మడి లక్ష్యాన్ని ఏర్పరచుకోవాల్సిన అవసరముంది. రాజకీయ విభేదాలను ప్రదర్శించడానికి చర్చలు, వాదోపవాదాలకు పూర్తి అవకాశం కల్పించే వేదికే పార్లమెంటు. ప్రజాస్వామ్యానికి నిలయమైన ఈ వేదికను, ప్రతిపక్షానికి సమాన స్థానం కల్పిస్తూ, దాని అసలైన ప్రయోజనం మేరకు పనిచేయనివ్వడంలో ఇరుపక్షాలూ కొంతమేర ఉమ్మడి భావనను కనుగొనాల్సిందే. లేకుంటే, ప్రతి సమావేశం ఇలాంటి నిందారోపణల నాటకంగానే ముగిసిపోతుంది, చివరికి నష్టపోయేది సామాన్య ప్రజలు, వారి ఆకాంక్షలే. పార్లమెంటు వేదికగా విభేదాలను ప్రదర్శించడం ప్రజాస్వామ్య లక్షణమైతే, దాన్నే స్తంభింపజేయడం దాని పతనానికి నాంది!

---

**పనికొచ్చే పలుకు**



## ఓవర్‌నైట్ సక్సెస్‌లు రియల్ కాదు బాస్!

రీల్స్‌లో చూసే "30 రోజుల్లో లైఫ్ ట్రాన్స్‌ఫార్మేషన్" థంబ్‌నెయిల్స్ చూసి, మనం కూడా అలాగే ఇన్‌స్టంట్‌గా విజయం సాధించాలని ఫీలవుతాం కదా? కానీ నిజం చెప్పాలంటే, అలాంటి ఓవర్‌నైట్ సక్సెస్ స్టోరీలు చాలావరకు ఎడిటింగ్ మ్యాజిక్కే తప్ప, రియాలిటీ కాదు. అమెరికన్ ఫిలాసఫర్ రాల్ఫ్ వాల్డో ఎమర్సన్ ఏనాడో ఒక సాలిడ్ లైఫ్ లెసన్ డ్రాప్ చేశాడు: *Adopt the pace of nature: her secret is patience.* అంటే, ప్రకృతి వేగాన్ని ఫాలో అవ్వండి, దాని సీక్రెట్ పేషెన్స్ మాత్రమే. సింపుల్‌గా చెప్పాలంటే -హడావుడి పడకుండా, కన్సిస్టెంట్‌గా ఎఫర్ట్ పెడితేనే రియల్ గ్రోత్ వస్తుందని దాని అర్థం.

ఇప్పుడు మనం లివ్ చేస్తున్న *instant gratification* యుగంలో ఇది వినడానికి కొంచెం బోరింగ్‌గా అనిపించొచ్చు. ఆర్డర్ పెడితే 10 నిమిషాల్లో డెలివరీ వచ్చేస్తుంది. రీల్ పోస్ట్ చేస్తే వెంటనే లైక్స్ కౌంట్ కనిపిస్తుంది. దీంతో మన బ్రెయిన్ కూడా "ప్రతిదీ ఫాస్ట్‌గా జరగాలి" అని ఎక్స్‌పెక్ట్ చేయడం మొదలుపెట్టింది. కానీ స్కిల్స్ నేర్చుకోవడం, కెరీర్ బిల్డ్ చేసుకోవడం, రిలేషన్‌షిప్స్ బలపడటం -వీటన్నింటికీ టైమ్ పడుతుంది. ఇక్కడే చాలామంది జెన్-జీ ఫ్రెండ్స్ నిరాశపడిపోతున్నారు. "నేను ఆరు నెలలుగా ప్రయత్నిస్తున్నా, ఇంకా రిజల్ట్ కనిపించడం లేదు" అని ఫీలయ్యి, మధ్యలోనే క్విట్ చేసేస్తారు. కానీ విత్తనం మొక్కగా, మొక్క చెట్టుగా మారడానికి టైమ్ పడుతుంది బాస్. అండర్‌గ్రౌండ్‌లో వేర్లు బలంగా పాతుకుపోతున్నప్పుడు, మనకు పైకి ఏమీ కనిపించకపోవచ్చు, కానీ ఆ ఇన్విజిబుల్ వర్క్ ఎఫెక్టివ్ ఫౌండేషన్ కడుతూనే ఉంటుంది.


పేషెన్స్ అంటే చేతులు ముడుచుకుని కూర్చోవడం కాదు. అది "పాసివ్ వెయిటింగ్" అస్సలు కాదు. "యాక్టివ్ ట్రస్ట్" -అంటే, రిజల్ట్ కనిపించకున్నా.. ప్రాసెస్‌పై నమ్మకంతో పని చేస్తూనే ఉండటం. జిమ్‌లో ఒక్కరోజు వర్కౌట్ చేస్తే సిక్స్-ప్యాక్ రాదు కదా. రెగ్యులర్‌గా, కన్సిస్టెంట్‌గా వెళ్తేనే బాడీ ట్రాన్స్‌ఫార్మ్ అవుతుంది. ఇక్కడా అంతే! స్కిల్ లెర్నింగ్ అయినా.. రిలేషన్‌షిప్ అయినా, పర్సనల్ గ్రోత్ అయినా -షార్ట్‌కట్‌లు కాదు, కన్సిస్టెన్సీయే కీ. షార్ట్‌కట్ ద్వారా వచ్చే సక్సెస్‌కి డెప్త్ ఉండదు. అది ఎప్పుడైనా కుప్పకూలొచ్చు. కానీ నెమ్మదిగా, స్టెడీగా బిల్డ్ చేసుకున్న దానికి ఒక సాలిడ్ వాల్యూ ఉంటుంది.

సో, తర్వాతిసారి "నా ఎఫర్ట్స్ ఏమీ వర్క్ అవ్వడం లేదు" అని ఫీలైనప్పుడు, ఒక్క క్షణం ఆగి ఆలోచించండి -మీరు నిజంగా ఫెయిల్ అవ్వడం లేదు, జస్ట్ ప్రకృతి రిథమ్‌లో ఉన్నారంతే. సోషల్ మీడియాలో కనిపించే హైలైట్ రీల్స్‌తో మీ బిహైండ్-ద-సీన్స్ స్ట్రగుల్‌ను కంపేర్ చేసుకోకండి. ప్రతి ఒక్కరి గ్రోత్ టైమ్‌లైన్ డిఫరెంట్. మీ పేస్‌ను రెస్పెక్ట్ చేయండి, ట్రస్ట్ ద ప్రాసెస్ -ఎందుకంటే, పేషెన్స్ అనేది వీక్‌నెస్ కాదు, ఇట్స్ యువర్ బిగ్గెస్ట్ సూపర్‌పవర్. ఫలితం లేటుగా వచ్చినా పర్వాలేదు, కానీ అది శాశ్వతంగా ఉంటుంది. అదే అసలైన విన్!

---

# వాస్తవాలు వర్సెస్ వదంతులు!

ఏపీని సాంకేతిక పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి దార్శనికతకు ఉత్తరాంధ్ర డేటా సెంటర్లు కీలకం. రూ.2,08,406 కోట్ల విలువైన 25 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఇవి 21,627 ఉద్యోగాలు సృష్టించనున్నాయి. అయితే, ఈ అభివృద్ధిని అడ్డుకోవాలన్న దురుద్దేశంతో ప్రభుత్వ ప్రత్యర్థి వర్గాలు నీటి వినియోగంపై దుష్ప్రచారం సాగిస్తున్నాయన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆందోళన. కేవలం 3.5 టీఎంసీ నీటితోనే ఈ కేంద్రాలు నడుస్తాయని, పోలవరం కెనాల్ ద్వారా సమృద్ధిగా జలాలు అందుతాయని స్పష్టం చేస్తున్నారు. వాస్తవాలతో దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి, యువతకు ఉద్యోగావకాశాలు దక్కేలా చూడాల్సిన బాధ్యత ప్రజలపైనా ఉందన్నది సీఎం మాట.




ఆంధ్రప్రదేశ్‌ను సాంకేతిక పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు, ఉత్తరాంధ్రలో ఏర్పాటవుతున్న భారీ డేటా సెంటర్లు కీలక మైలురాయిగా నిలవనున్నాయి. ఆగస్టు 12న జరిగిన 20వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (సిప్‌బి) సమావేశంలో రూ.2,08,406 కోట్ల విలువైన 25 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటిలో అనకాపల్లి జిల్లాలో రీన్యూ ఏపీ గ్రీన్ డేటా సెంటర్ ప్రతిపాదించిన రూ.85,200 కోట్ల ప్రాజెక్టు అతిపెద్దది. ఈ ప్రాజెక్టులు మొత్తంగా 21,627 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించనున్నాయి. అయితే, ఈ చారిత్రాత్మక పెట్టుబడుల ప్రవాహం మధ్యే, కొన్ని వర్గాలు సామాజిక మాధ్యమాల్లో ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ, ఈ పరిశ్రమలను కాలుష్య కారకాలుగా చిత్రీకరిస్తున్నాయని సీఎం నాయుడు స్వయంగా ఆందోళన వ్యక్తం చేయడం చిన్న విషయం కాదు. ఈ దుష్ప్రచారాన్ని ఖచ్చితమైన గణాంకాలతో తిప్పికొట్టాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి. ఉత్తరాంధ్రలో ఏర్పాటవుతున్న డేటా సెంటర్లకు కేవలం 3.5 టీఎంసీ నీరు మాత్రమే అవసరమన్నది సీఎం మాట. ఇది రాష్ట్ర నీటి వనరులపై ఎలాంటి తీవ్ర ఒత్తిడి తీసుకురాని, హేతుబద్ధమైన స్థాయిలో ఉన్న అవసరం. అంతేకాక, విశాఖపట్నంలోని పరిశ్రమలకు పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా గురుత్వాకర్షణ పద్ధతిలో సమృద్ధిగా నీటిని సరఫరా చేసేలా ప్రణాళిక సిద్ధం చేయాలనీ సీఎం ఆదేశించారు -అంటే, నీటి లభ్యతపై ప్రభుత్వం ముందుచూపుతో పటిష్టమైన ఏర్పాట్లు చేస్తోందని ఇది స్పష్టం చేస్తోంది.

వాస్తవానికి, డేటా సెంటర్లు సంప్రదాయ భారీ పరిశ్రమల మాదిరిగా వాయు, జల కాలుష్యాన్ని వెదజల్లే యూనిట్లు కావు. ఇవి ప్రధానంగా సర్వర్లు, కూలింగ్ వ్యవస్థలతో నడిచే డిజిటల్ మౌలిక సదుపాయాలు. రసాయన వ్యర్థాలు, పొగ, దుర్వాసనలు వెలువరించే సంప్రదాయ ఫ్యాక్టరీలతో వీటిని పోల్చడం సరికాదు. ఆధునిక సాంకేతికతతో రూపొందించే ఈ కేంద్రాలు, సముద్రజలాల శీతలీకరణ వ్యవస్థలు వంటి పర్యావరణహిత పరిష్కారాలను వినియోగించుకునేలా రూపొందుతున్నాయి. దీనివల్ల మంచినీటి వినియోగంపై ఒత్తిడి మరింత తగ్గుతుంది. ఇంకా, గూగుల్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తర్లువాడలో అమెరికా వెలుపల తమ అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకోవడం, ఏపీ సాంకేతిక పెట్టుబడులకు ఎంతటి విశ్వసనీయ కేంద్రంగా మారుతోందో నిరూపిస్తుంది. ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు రాష్ట్రానికి రావడమంటే, కేవలం పెట్టుబడులు మాత్రమే కాదు -అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, అంతర్జాతీయ ప్రమాణాలు, భవిష్యత్ తరం ఉద్యోగావకాశాలు కూడా వస్తాయని అర్థం. గ్రీన్ అమ్మోనియా, లిథియం బ్యాటరీలు, రోబోటిక్స్ వంటి కొత్త రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించాలని, గ్రామీణ ప్రాంతాలకూ పారిశ్రామికీకరణ ఫలాలు అందేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం నాయుడు నొక్కిచెప్పడం, ఈ అభివృద్ధి కేవలం నగరాలకే పరిమితం కాకుండా, రాష్ట్రం మొత్తానికీ విస్తరించాలన్న ఆయన సమగ్ర దృక్పథాన్ని తెలియజేస్తుంది.

అయితే, ఏ కొత్త భారీ పరిశ్రమ వచ్చినా సహజంగానే స్థానికుల్లో నీటి లభ్యత, పర్యావరణ ప్రభావంపై సందేహాలు తలెత్తడం సహజం. ఇది ప్రజాస్వామ్యంలో ఆరోగ్యకరమైన లక్షణమే. విశాఖపట్నం జిల్లాలో భూగర్భజలాల లభ్యత రాష్ట్రంలోనే అత్యల్పంగా ఉందన్న గణాంకాలు, పర్యావరణ కార్యకర్తలు, న్యాయవాదులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలు కూడా ఇక్కడ ప్రస్తావించదగినవే. ఇలాంటి సందేహాలు వ్యక్తమైనప్పుడు, వాటిని నిర్లక్ష్యం చేయకుండా, శాస్త్రీయ డేటాతో, పారదర్శకంగా వివరణ ఇవ్వడమే సరైన మార్గం, సీఎం నాయుడు సరిగ్గా అదే చేస్తున్నారు. ప్రతి ప్రాజెక్టుకు నిర్దిష్ట నీటి అవసరాలను బహిరంగంగా ప్రకటించడం, ప్రత్యామ్నాయ నీటి వనరుల ప్రణాళికలను స్పష్టం చేయడం ద్వారా ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించవచ్చు. దురదృష్టవశాత్తూ, కొన్ని రాజకీయ శక్తులు, స్వార్థ ప్రయోజనాలు ఆశించే వర్గాలు ఈ సహజమైన సందేహాలను ఆసరాగా చేసుకుని, అర్ధసత్యాలు, అతిశయోక్తులతో కూడిన దుష్ప్రచారాన్ని సామాజిక మాధ్యమాల్లో వ్యవస్థీకృతంగా వ్యాప్తి చేయడం ఆందోళనకరం. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు, వేలాది ఉద్యోగాలు తీసుకొచ్చే ప్రాజెక్టులను అడ్డుకోవాలన్న దురుద్దేశంతో సాగే ఇలాంటి ప్రచారాలు, చివరికి నష్టపోయేది సామాన్య యువతే, ఉద్యోగావకాశాలు కోల్పోయేది వారే. అభివృద్ధిని అడ్డుకోవడం ద్వారా ఎవరికి లాభం చేకూరుతుందో ప్రజలు ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ నేపథ్యంలో, ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి ముందుచూపుతో కూడినదిగా కనిపిస్తోంది. దుష్ప్రచారాన్ని విస్మరించకుండా, వాస్తవాలతో ఎదుర్కోవాలన్న సీఎం నాయుడు నిర్ణయం హర్షణీయం. అధికారులు నిరంతరం ప్రజల్లో అవగాహన కల్పించాలని, పారిశ్రామిక ప్రాజెక్టుల విలువను, అవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణ వ్యవస్థకు చేకూర్చే ప్రయోజనాలను శాస్త్రీయంగా వివరించాలని నిర్దేశించడం, పారదర్శక పాలనకు నిదర్శనం! అంతేకాక, ప్రతి పరిశ్రమ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఎంత విలువను జోడిస్తుందో విశ్లేషించాలని అధికారులను ఆదేశించడం, కేవలం పెట్టుబడుల పరిమాణాన్నే కాకుండా, వాటి నాణ్యతను, దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటోందని స్పష్టం చేస్తుంది. మూలపేట పోర్టు నిర్మాణాన్ని డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని, రాయలసీమ నుంచి ఉద్యాన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు చేరేలా రోడ్డు, రైలు, పోర్టు అనుసంధానతను బలోపేతం చేయాలని ఆదేశించడం వంటివి, రాష్ట్రాభివృద్ధి పట్ల ప్రభుత్వానికి ఉన్న సమగ్ర దృక్పథాన్ని తెలియజేస్తున్నాయి. అభివృద్ధి, ఉద్యోగాలు, పెట్టుబడులు కోరుకునే ప్రతి ఆంధ్రుడు ఇలాంటి దుష్ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వాస్తవాలను తెలుసుకుని ముందుకు సాగాలి. రాష్ట్రాన్ని సాంకేతిక, పారిశ్రామిక శక్తిగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ప్రజలంతా చేయూతనివ్వాల్సిన సమయమిది. వదంతులకు కాదు, వాస్తవాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన తరుణమిది!! ■

---



ఎప్పుడు అవకాశమొచ్చినా వెంటనే నవ్వండి. నవ్వును నలుగురితో పంచుకోండి. చిన్న చిరునవ్వు శరీరానికి కొత్త ఉత్సాహాన్నిస్తుంది. శరీరంలోని రసాయనిక వ్యవస్థను సానుకూలపరుస్తుంది. నవ్వినప్పుడు మెదడులో ఎండార్ఫిన్లు విడుదలై, ఒత్తిడి హార్మోన్ కార్టిజాల్ స్థాయిని తగ్గిస్తాయి. దీనివల్ల మనసు తేలికపడటమే కాదు, రోగనిరోధక శక్తి బలపడుతుంది. మీ నవ్వు చూసిన ఎదుటివారిలోనూ అదే సానుకూల భావన ప్రతిబింబిస్తుంది. నవ్వు అంటువ్యాధిలా వ్యాపిస్తుందని గుర్తుంచుకోండి. కాబట్టి, ఎంత బిజీగా ఉన్నా, ఎంత ఒత్తిడిలో ఉన్నా, ఒక నిజాయితీగల చిరునవ్వుకు క్షణం కేటాయించండి. అది మీకూ, చుట్టూ ఉన్నవారికీ మేలు.

-మహాదేవ

---

**వింతల్లో వింతలు**

## ఆర్డర్ల ఆనందానికి అరదండం!



జపాన్‌లో వింత మోసం వెలుగులోకొచ్చింది. ఒసాకాకు చెందిన 32 ఏళ్ల మయు యోషిదా అనే రెస్టారెంట్ ఉద్యోగిని, జపాన్‌లోని అతిపెద్ద మంగా ప్రచురణ సంస్థ షూయిషాకు చెందిన ఆన్‌లైన్ స్టోర్‌లో ఏకంగా 238 వేర్వేరు ఖాతాల ద్వారా 2,000కు పైగా ఆర్డర్లు పెట్టింది. 2024-2025 మధ్య దాదాపు 4.3 బిలియన్ యెన్ల (సుమారు రూ.227 కోట్లు) విలువైన ఉత్పత్తులను ఆర్డర్ చేసిన ఆమె, ఒక్క పైసా కూడా చెల్లించలేదు. కన్వీనియన్స్ స్టోర్ ప్రీపేమెంట్ విధానాన్ని, క్యాష్-ఆన్-డెలివరీ ఆప్షన్‌ను ఆసరాగా చేసుకుని, డబ్బు చెల్లించకుండా ఆర్డర్లు రద్దయ్యేలా చేయడం లేదా వస్తువులు వచ్చాక తిరస్కరించడం ఆమె పద్ధతి. దీనివల్ల కంపెనీకి రవాణా ఖర్చుల రూపంలో దాదాపు 7.5 మిలియన్ యెన్ల (రూ.40 లక్షలు) నష్టం వాటిల్లింది. ఏడాదిపాటు సాగిన దర్యాప్తు అనంతరం మంగళవారం అరెస్టైన యోషిదా, తనకు కంపెనీపై ఎలాంటి కక్షా లేదని, కేవలం రోజువారీ ఒత్తిడిని తట్టుకోవడానికే వస్తువులు అమ్ముడుపోకముందే ఆర్డర్ చేయడంలో తనకు ఒక తృప్తి, ఉపశమనం లభించేదని అంగీకరించింది!

# లంకను జయిస్తారా?

**శ్రీలంకతో భారత్ తొలి టెస్టు నేటి నుంచే**
**ఉదయం 10 నుంచి సోనీ స్పోర్ట్స్, డీడీ స్పోర్ట్స్‌లో**



శ్రీలంక పర్యటనలో చివరి రెండు టెస్టు సిరీస్‌లూ భారత్‌వే. ఇప్పుడు ప్రత్యర్థి అంత గొప్పగా ఏమీ లేదు. స్టార్లు లేక సాధారణంగా కనిపిస్తోంది. బలాబలాల్లో టీమ్‌ఇండియానే మెరుగ్గా ఉంది. అయినా లోలోన కంగారు తప్పట్లేదు. గత రెండేళ్లలో భారత టెస్టు జట్టు ప్రదర్శన అలా ఉంది మరి. సొంతగడ్డపై న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాలకు సిరీస్‌లు కోల్పోయారు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌ల్లోనూ ఓటములు తప్పలేదు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లోనూ ఎంతో వెనుకబడి ఉన్నారు. మరి ఈ స్థితిలో లంకలో శుభ్‌మన్ సేన ఎలాంటి ఫలితం రాబడుతుందో?

టీమ్‌ఇండియా సుదీర్ఘ విరామం తర్వాత ఓ కీలక టెస్టు సమరానికి సిద్ధమైంది. జూన్‌లో అఫ్గాన్‌తో ఏకైక టెస్టును పక్కన పెడితే.. చివరగా గత ఏడాది అక్టోబరులో దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఆడిన శుభ్‌మన్ సేన.. ఇప్పుడు శ్రీలంకను దాని సొంతగడ్డపై ఢీకొనబోతోంది. రెండు టెస్టుల సిరీస్‌లో తొలి మ్యాచ్ శనివారమే ఆరంభం కాబోతోంది. డబ్ల్యూటీసీలో 48.15 గెలుపు శాతంతో అయిదో స్థానానికి పరిమితమైన భారత్.. ఫైనల్ రేసులో బాగా వెనుకబడి ఉండగా, మిగతా తొమ్మిది మ్యాచ్‌ల్లోనూ మెరుగైన ఫలితాలు రాబట్టడం కీలకం. ముందుగా శ్రీలంకపై సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని టీమ్‌ఇండియా చూస్తోంది. లంక కొంత బలహీనంగానే కనిపిస్తున్నప్పటికీ సొంతగడ్డపై ఆ జట్టును తక్కువ అంచనా వేస్తే కష్టమే. స్పిన్నర్లకు స్వర్గధామం అనదగ్గ గాలెలో బలమైన స్పిన్ దళంతో ప్రత్యర్థి జట్టు బరిలో దిగుతోంది.

**తిరిగితే తట్టుకుంటారా?**

భారత్‌కు నాణ్యమైన బ్యాటింగ్ లైనప్పే ఉంది. సీనియర్ కేఎల్ రాహుల్, ప్రతిభావంతుడైన యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్‌ల రూపంలో భారత్‌కు ఉత్తమ ఓపెనింగ్ జోడీ ఉంది. దేశవాళీల్లోనే కాక ఇటీవల సన్నాహక మ్యాచ్‌లోనూ చక్కటి ఫామ్‌ను కనబరిచిన దేవ్‌దత్ పడిక్కల్ మూడో స్థానంలో బరిలోకి దిగనున్నాడు. నాలుగో స్థానంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆడతాడు. తర్వాత రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజాలతో భారత బ్యాటింగ్ విభాగం బలంగా కనిపిస్తోంది. అయితే వీళ్లందరూ స్పిన్‌కు బాగా సహకరించే గాలెలో.. ప్రభాత్ జయసూర్య నేతృత్వంలోని లంక స్పిన్ దళాన్ని ఎలా ఎదుర్కొంటారన్నదే ప్రశ్న. సొంతగడ్డపైనే స్పిన్‌ను సరిగా ఆడలేక భారత్ గత రెండేళ్లలో రెండు సిరీస్‌లు కోల్పోయింది. మరి లంకలో పరీక్షకు ఏమేర నిలుస్తుందో అన్నది సందేహం. అసిత ఫెర్నాండో, విశ్వ ఫెర్నాండో, లహిరు కుమారలతో కూడిన లంక పేస్ విభాగమూ మెరుగ్గానే ఉంది. తొలి రోజు బ్యాటింగ్ చేయాల్సి వస్తే లంక పేసర్లను జాగ్రత్తగా ఆడాల్సిందే. మ్యాచ్ సాగేకొద్దీ స్పిన్నర్ల ప్రభావం పెరుగుతుంది కాబట్టి.. భారత్ రెండోసారి బ్యాటింగ్ చేయాల్సి వస్తే స్పిన్‌తో ముప్పు తప్పదు.

**ఉపయోగించుకుంటారా?**

గాలె పిచ్‌ను భారత స్పిన్నర్లు ఎంతమేర ఉపయోగించుకుంటారన్నదీ మ్యాచ్‌లో కీలకమే. సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజాతో పాటు కుల్‌దీప్ యాదవ్, మానవ్ సుతార్‌లతో భారత స్పిన్ విభాగం కూడా మెరుగ్గానే ఉంది. అయితే దినేశ్ చండిమాల్, ధనంజయ డిసిల్వా, కమిందు మెండిస్, నిరోషన్ డిక్వెలా లాంటి సీనియర్లు స్పిన్‌ను బాగా ఆడతారు. వారికి కళ్లెం వేయడం కీలకం. లంక జట్టులో మిగతా బ్యాటర్లకు అనుభవం తక్కువ. బుమ్రా అందుబాటులో లేని నేపథ్యంలో మహ్మద్ సిరాజ్ పేస్ దాడిని నడిపించాల్సి ఉంటుంది. అతడికి తోడుగా ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్‌ల్లో ఒకరు తుది జట్టులో ఉంటారు. కొత్త బంతితో పేసర్లు చకచకా వికెట్లు తీయడం కీలకం.

"ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడడం మా లక్ష్యం. మేం ఇంకో 9 టెస్టులు ఆడాల్సి ఉంది. అందులో ఆరేడు గెలిస్తే ఫైనల్‌కు అర్హత సాధించేందుకు మెరుగైన అవకాశాలుంటాయి. కాబట్టి ఇప్పుడు లంకతో ఆడబోయే సిరీస్ మాకెంతో కీలకం. దీనికి సరైన సన్నద్ధతతో వచ్చాం"

**గిల్, భారత సారథి**

"శ్రీలంకలో టెస్టు క్రికెట్ అనగానే గుర్తొచ్చే మైదానం గాలె. నేను క్రికెటర్‌గా ఎదిగే క్రమంలో ఇక్కడ చాలా మ్యాచ్‌లు ఆడా. నా 50వ టెస్టులో.. శ్రీలంకకు సారథ్యం వహిస్తుండడం చాలా ఆనందంగా ఉంది. ఈ సిరీస్ అనుభవం నాకెంతో ప్రత్యేకం"

**ధనంజయ డిసిల్వా, శ్రీలంక కెప్టెన్**

శ్రీలంకలో భారత్ ఆడిన టెస్టు సిరీస్‌లు. మూడు సిరీస్‌లను టీమ్‌ఇండియా నెగ్గితే.. మూడు ప్రత్యర్థి సొంతమయ్యాయి. రెండు సిరీస్‌లు డ్రా అయ్యాయి.

# బీసీసీఐ క్రికెట్ డైరెక్టర్‌గా లక్ష్మణ్!



బెంగళూరు: భారత మాజీ బ్యాటర్ వీవీఎస్ లక్ష్మణ్‌కు బీసీసీఐ మరింత పెద్ద బాధ్యత అప్పగించే అవకాశముంది. ఇప్పటికే సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (సీఓఈ) అధిపతిగా ఉన్న వీవీఎస్.. బోర్డు కొత్తగా ప్రవేశపెట్టనున్న క్రికెట్ డైరెక్టర్ పదవిని చేపట్టనున్నాడని సమాచారం. సీఓఈ అధిపతిగా లక్ష్మణ్ ఒప్పందం త్వరలో ముగియనుంది. అతడి సేవలను మరో రెండేళ్లు కొనసాగించాలని భావిస్తున్న బీసీసీఐ.. క్రికెట్ డైరెక్టర్‌గా నియమించనుందని బోర్డు వర్గాలు తెలిపాయి. ఈ కొత్త భాధ్యత భారత క్రికెట్‌లోని ప్రతి స్థాయితోనూ అనుసంధానమై ఉంటుంది. సీనియర్ జట్టు, సెలక్టర్లు, కోచ్‌లు, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ మధ్య క్రికెట్ డైరెక్టర్ వారధిగా ఉండబోతున్నాడు. ప్రతిభావంతుల గుర్తింపు, వారిని సానబట్టడం, దీర్ఘకాలిక ప్రణాళిక, ఇంజురీ మేనేజ్‌మెంట్ లాంటి సీఓఈ బాధ్యతలకు ఇది అదనం. 2024లో సీఓఈ అధిపతిగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మణ్.. యువ ఆటగాళ్లను టీమ్‌ఇండియా దిశగా నడిపించేందుకు కృషి చేశాడు. ప్రధాన కోచ్ గైర్హాజరీలో సీనియర్ జట్టు కోచ్‌గానూ వ్యవహరించాడు. మరోవైపు చీఫ్ సెలక్టర్‌గా అగార్కర్ పదవి కాలం ఈ సెప్టెంబర్‌లో పూర్తవనుంది. గత కొన్ని నెలలుగా అగార్కర్ పని తీరుపై చర్చ నడుస్తోంది. అతడి పదవి కాలాన్ని 2027 వన్డే ప్రపంచకప్ వరకు పొడిగిస్తారా లేదా అన్నది సందేహంగా ఉంది. కోచ్‌గా గంభీర్‌పై కూడా విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ క్రికెట్ డైరెక్టర్ పాత్ర ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరం.

# ఇదే నా చివరి ప్రపంచ కప్ కావచ్చు: మన్‌ప్రీత్ సింగ్



ఇంటర్నెట్ డెస్క్: ఆగస్టు 15 నుంచే హాకీ ప్రపంచ కప్ (ఎశీఎనెవఎ ఔశీతీశ్రీు జబజూ 2026) ప్రారంభం కానుంది. ఇందులో భారత్‌ను చివరిసారిగా 1975లో స్వర్ణం వరించింది. ఆ తర్వాత పతకం రాలేదు. ఈసారి ఎలాగైనా ఆ లోటును భర్తీ చేయాలనే లక్ష్యంతో టీమ్‌ఇండియా బరిలోకి దిగుతోంది. తనకు ఇదే చివరి ప్రపంచ కప్ కావచ్చని సీనియర్ మిడ్ ఫీల్డర్ మన్‌ప్రీత్ సింగ్ వ్యాఖ్యానించాడు. అదే దృక్పథంతో బరిలోకి దిగి గెలిచేందుకు ప్రయత్నిస్తానని తెలిపాడు.

"ఈ వరల్డ్ కప్ నాకెంతో స్పెషల్. ఇది నాకు నాలుగో ఎడిషన్. మేం ఒలింపిక్ మెడల్స్ గెలిచాం. కానీ, వరల్డ్ కప్‌లో పతకం అందుకోలేకపోయాం. ఇప్పుడున్న జట్టులో ప్రతి ఒక్కరి కల కూడా అదే. నావరకైతే ఇదే చివరి ప్రపంచ కప్ కావొచ్చు. అదే మైండ్‌సెట్‌తో బరిలోకి దిగుతా. ఇప్పటి వరకు మేం సాధించలేకపోయిన దానిని అందుకొనేందుకు ప్రయత్నిస్తాం. అదే సమయంలో భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి. మేం పోషించాల్సిన పాత్రపై స్పష్టత ఉంది. క్రమశిక్షణతో ఆడతాం. అప్పుడే గెలిచే అవకాశాలు మనకు మెరుగ్గా ఉంటాయి. జట్టులో ప్రతి ఒక్కరికీ గొప్ప అనుభవం ఉంది. అందరూ అద్భుతమైన టాలెంట్ ఉన్న ప్లేయర్లే. మా సన్నద్ధత కూడా చాలా బాగుంది. ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంటామని బలంగా చెప్పగలను. ప్రతి ట్రైనింగ్ సెషన్‌లోనూ మేం వందశాతం కష్టపడ్డాం. జట్టులోని ప్రతి ఒక్కరూ ఏదో సాధించాలనే లక్ష్యంతోనే ఉన్నారు. ఫిట్‌నెస్‌పై మా కోచ్ ప్రధానంగా దృష్టి పెట్టారు. ఎందుకంటే.. ఫిట్‌గా ఉంటే అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించేందుకు ఆస్కారం ఎక్కువ. గోల్స్ కొట్టడం మీదనే కాకుండా.. డిఫెన్స్‌పైనా వర్కౌట్ చేశాం. ప్రత్యర్థి పాకిస్థానా? ఇతర జట్టా? అనేది ముఖ్యం కాదు. మా ప్రణాళిక ప్రకారం ఆడతాం. గెలిచి తీరుతాం" అని మన్‌ప్రీత్ సింగ్ వెల్లడించాడు. ప్రపంచ కప్ పూల్ బిలో వేల్స్, ఇంగ్లాండ్, పాకిస్థాన్‌తోపాటు భారత్ ఉంది. తొలి మ్యాచ్ ఆగస్టు 15న సాయంత్రం 4.30 గంటలకు వేల్స్‌తో టీమ్‌ఇండియా తలపడనుంది. ఆగస్టు 17న ఇంగ్లాండ్(సాయంత్రం 6.30గంటలు), ఆగస్టు 19న పాకిస్థాన్‌ను(సాయంత్రం 6.30 గంటలు) భారత్ ఢీకొట్టనుంది. నెదర్లాండ్స్ వేదికగా వరల్డ్ కప్ జరగనుంది.

# దర్శకులుగా వచ్చి హీరోలుగా!



దర్శకత్వం అనేది ఎంతో బాధ్యతతో కూడుకున్న సవాలుతో కూడిన ప్రయాణం. కెమెరా వెనుక నిలబడి వందలాది మంది సాంకేతిక నిపుణులను, నటీనటులను సమన్వయం చేస్తూ తెరపై అద్భుతాలను ఆవిష్కరించే దర్శకులకు తెరపై నటించడం అంత సులువైన విషయం కాదు. కానీ కొందరు ప్రతిభావంతులైన దర్శకులు ఈ హద్దులను చెరిపేస్తూ కెమెరా ముందు నటిస్తూ బాక్సాఫీస్ వద్ద అసాధారణ రికార్డు సృష్టిస్తున్నారు. కేవలం అతిథి పాత్రలకే పరిమితం కాకుండా పూర్తి స్థాయి హీరోలుగా మారి తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంటున్నారు.

ఈ అరుదైన కోవకు చెందిన ట్రెండ్‌లో తమిళ, కన్నడ , తెలుగు పరిశ్రమలలో పలువురు ప్రముఖులు ముందు వరుసలో ఉన్నారు. కెమెరా ముందుకొచ్చి ప్రేక్షకులను మెప్పించడం ప్రతి దర్శకుడికి సాధ్యం కాదు. కానీ సరైన కథ, బలమైన స్క్రిప్ట్ పడితే బాక్సాఫీస్ మోత మోగిపోతుందని నిరూపించారు. తమ సినిమాలకే కాకుండా ఇతర దర్శకుల చిత్రాల్లోనూ హీరోగా నటిస్తూ ఇండస్ట్రీలో కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతున్నారు. ఈ కోవలో లోకేష్ కనగరాజ్, ప్రదీప్ రంగనాథన్, రిషబ్ శెట్టి, ఉపేంద్ర, ఎస్.జె. సూర్య వంటి దర్శకులు హీరోలుగా సత్తా చాటుతున్నారు.


కోలీవుడ్‌లో తనదైన టెర్రిఫిక్ మేకింగ్ స్టైల్‌తో స్టార్ డైరెక్టర్‌గా ఎదిగిన లోకేష్ కనగరాజ్ తాజాగా డీసీ తో నటుడిగానూ అదృష్టాన్ని పరీక్షించుకుని సంచలనం సృష్టిస్తున్నారు. ఎలాంటి అంచనాలు లేకుండా విభిన్నమైన ఇంటెన్స్ పాత్రలో కనిపిస్తూ అద్భుతమైన నటనతో సినిమాను బ్లాక్‌బస్టర్ వైపు నడిపిస్తున్నారు. ఈ రేంజ్ పెర్ఫార్మెన్స్ చూస్తుంటే లోకేష్ కేవలం డైరెక్టర్‌గానే కాకుండా నటుడిగానూ ఇండస్ట్రీలో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

మరో యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రదీప్ రంగనాథన్ -లవ్ టుడే- సినిమాతో దర్శకుడిగా విజయం సాధించి, ఏకంగా హీరోగా మారి బాక్సాఫీస్ వద్ద రఫ్ ఆడిస్తున్నారు. ఆ తర్వాత వరుసగా -డ్రాగన్-, -డ్యూడ్- వంటి క్రేజీ ప్రాజెక్ట్‌లతో యూత్‌లో విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకుని పాన్-ఇండియన్ స్టార్ రేంజ్‌కు ఎదుగుతున్నారు. మరోవైపు కన్నడ చిత్రసీమ నుంచి గ్లోబల్ పాన్-ఇండియన్ స్టార్‌గా ఎదిగిన రిషబ్ శెట్టి కూడా ముందుగా దర్శకుడిగానే ప్రయాణాన్ని ప్రారంభించారు. -కిరిక్ పార్టీ- లాంటి సంచలన సినిమాను తెరకెక్కించిన ఆయనే -కాంతార- చిత్రంతో పూర్తిగా హీరోగా మారి సృష్టించిన సునామి గురించి చెప్పనవసరం లేదు. కన్నడ పరిశ్రమలో సరికొత్త ట్రెండ్‌కు నాంది పలికిన ఉపేంద్ర కూడా దర్శకుడిగా కెరీర్ ప్రారంభించి ఆ తర్వాత హీరోగా మారి సెన్సేషనల్ హిట్స్‌తో ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచారు. అలాగే తమిళంలో ఎస్.జె. సూర్య కూడా నాని రీమేక్ చిత్రం ద్వారా హీరోగా మారి అటుపై విలక్షణ పాత్రలతో పాటు హీరోగా నటిస్తూ సత్తా చాటుకుంటున్నారు. తరుణ్ భాస్కర్, అభిజిత్ వంటి పలువురు దర్శకులు కూడా ఇదే బాటలో నడుస్తూ కెమెరా ముందు అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

అంతిమంగా చూస్తే.. తెర వెనుక కథలను అల్లుతూ చిత్ర పరిశ్రమను శాసించిన దర్శకులు, తెర ముందుకు వచ్చి నటులుగా కూడా ప్రతిభను చాటుకోవడం టాలీవుడ్ .. ఇతర భాషా పరిశ్రమలకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తోంది. సాంకేతిక పరిజ్ఞానంపై, కథా కమామిషూపై పూర్తి అవగాహన ఉన్న వీరు హీరోలుగా మారడంతో చిత్రాల స్థాయి మరింత పెరుగుతోంది. భవిష్యత్తులోనూ దర్శకుల నుంచి మరిన్ని అద్భుతమైన చిత్రాలు వచ్చే అవకాశం ఉంది.









PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com